Reg. No. 1118. విదివర్తిక రెండు అణాలు

ఆంధ్ర పత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. Andhra Patrika Madras, Monday, 6-9-43 No. 132

315759.

బెంగాలురాష్ట్ర క్షామము: ధాన్యపు సరఫరా ఏర్పాట్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:—

బెంగాలు అక్టింగు గవర్నరు సర్ థామసు రూథర్‌ఫర్డుగారును, బెంగాలు మంత్రి హెచ్. యస్. సుహుర్వర్దీగారును నిన్న, నేడు ఇండియా ప్రభుత్వమువారి ఆహారశాఖ సభ్యులతోను, ఆహారశాఖయందలి యితర అధికారులతోను సంప్రదించిరని తెలియుచున్నది. వీరు ఉభయులు త్వరలో కలకత్తా తిరిగి వచ్చెదరు.

పంజాబు, ఒరిస్సాప్రధానులతో శ్రీ వాస్తవాగారి సంప్రదింపులు

ఇండియా ప్రభుత్వ ఆహారశాఖసభ్యుడగు సర్ జే. పి. శ్రీవాస్తవాగారు నేడు తనభవనమునందు రెండుసభలు గావించిరి. ఒకసభలో ఆయన పంజాబు ప్రధాని గౌ॥ మాలిక్ ఖిజర్ హయత్ ఖానుగారితోను, రెండవసభలో ఒరిస్సాప్రధాని పర్లాకిమిడి మహారాజగారితోను సమాలోచనలు జరిపెను. ఈ రెండుసభలలోను బెంగాలు సివిలుసప్లయిశాఖ మంత్రి సుహుర్వర్దీగారును, ఆహారశాఖ అధికారులును పాల్గొనిరి. ఇటీవల కలకత్తాజిల్లానందు ఆహారశాఖసభ్యుడు గావించియుండిన వాగ్దానము ననుసరించి బెంగాలుకు ఆహారధాన్యములు సరఫరా చేయుట ఈ సభల ఉద్దేశ్యమైయుండెను. ఈ సభలవల్ల నాలా సంతృప్తికరములగు ఫలితములు చేకూరెనని తెలియుచున్నది.

ఒరిస్సానుండి బెంగాలుకు 4 లక్షల మణుగుల వడ్లు

బెంగాలుకు ఆహారధాన్యములు సరఫరా చేయ సందర్భమున నేడు బెంగాలుకును ఒరిస్సాకును ఒక ఒడంబడిక జరిగెను. ఈ ఒడంబడిక ననుసరించి బెంగాలుకు నాలుగు లక్షల మణుగుల వడ్లు సరఫరాచేయుటకు ఒరిస్సా అంగీకరించెను.

కలకత్తా, సెప్టెంబరు 5:—

ప్రచారశాఖ డైరెక్టరు ఈక్రింది విషయములు తెలుపుచున్నారు:—

కాంతెలు ఆసుపత్రిలో 60 మందిక్షుధార్తులను రోగులు, బెహాలా ఎ. ఆర్. పి. ఆసుపత్రిలో 117 గురు చేర్చుకొనబడిరి. కాంతెలు ఆసుపత్రిలో 23 స్థరు, బెహాలా ఆసుపత్రిలో 13 స్థరు చనిపోయిరి. కాంతెలు ఆసుపత్రినుండి 85 మంది, బెహాలానుండి 10 మంది విడుదల చేయబడిరి. ఇప్పుడు చికిత్స నందుచున్న రోగుల మొత్తం సంఖ్య కాంతెలు ఆసుపత్రిలో 185. బెహాలా ఆసుపత్రిలో 817.

మేయరు క్షామనివారణసంఘస్థాపన

కలకత్తా, సెప్టెంబరు 5:—

కలకత్తా కార్పొరేషను సభ్యులు మేయరు గదిలో సమావేశమై మేయరు క్షామనివారణ నిధిని ప్రారంభించుటకు తీర్మానించిరి. ఈ నిధికి ద్రవ్యమొసంగవలెనని త్వరలో విజ్ఞాపనము గావింపబడును.

లాహోరులో సమాలోచనలకు ఏర్పాటు

సిమ్లా, సెప్టెంబరు 5:—

ధాన్యము కొరవగానున్న రాష్ట్రములకును, ముఖ్యముగా బెంగాలుకును త్వరగా సప్లయి లందజేయుటమయ మాలోచించుటకు లాహోరులో సెప్టెంబరు 8 తేదీన ఒక సభ జరుగునని తెలియుచున్నది. ఈసభలో ఇండియాప్రభుత్వ ఆహారశాఖ సభ్యుడగు సర్ జె. పి. శ్రీవాస్తవా, పంజాబుప్రభుత్వ ఆహారశాఖమంత్రి సర్దార్ బలదేవసింగు, బెంగాలు సివిల్‌సప్లయిశాఖ మంత్రి సుహుర్వర్దీ, పంజాబు సివిల్‌సప్లయిల డైరెక్టరు జన్, నార్తుఫిష్టరన్ రైల్వేఅధికారులు ఇండియా పంజాబు ప్రభుత్వముల ఆహారశాఖల ఉన్నతోద్యోగులు పాల్గొందురు.

"పంజాబుకు 100 మంది అనాథలు

నూరుమంది అనాథలతో కూడిన మొదటిజట్టు లేపు కలకత్తానుండి లాహోరు బయలుదేరి వెళ్లెదరు. లాహోరునందలి దయానంద ఆయుర్వేదకళాశాల ప్రధానాచార్యుడును, లాహోరు ఆర్యప్రతినిధి సభ ప్రతినిధులును ఈ అనాథలను ఆశ్రయించుగెదరు. అనాథల సంఖ్య పెరిగినకొలది, రైళ్లలో జాగాదొరికినకొలది మరికొన్ని జట్లుగూడ పంపబడును. అని బెంగాలురిలీఫ్ కమిటీ ఉపాధ్యక్షుడు డా॥ శ్యామప్రసాదముఖర్జీగారు ప్రకటించుచున్నారు.

పంజాబునుండి ఒక వేయిటన్నుల గోధుమలు

అమృతసరము, సెప్టెంబరు 5:—

బెంగాలు ప్రజల సహాయార్థము పంజాబునందలి హిందూసంస్థలు కేంద్రసహాయ సంఘము నొకదాని నేర్పరిచియుండిరి. ఈ కేంద్రసంఘ పక్షమున బెంగాలులో ఉచితముగా పంచిపెట్టుటకై ఒక వేయిటన్నుల గోధుమలను పంప పంజాబు సివిల్ సప్లయిల డైరెక్టరు అంగీకరించెనని తెలియుచున్నది.

పంజాబు రిలీఫ్ కమిటీ

కలకత్తాయందలి పంజాబీలు లాలాకరంచందు థపాడ్ గారి అధ్యక్షతన సభ గావించి బెంగాలు సహాయార్థము పంజాబు రిలీఫ్‌కమిటీ అను సంస్థ నొకదాని నేర్పరిచిరి. సంఘనిధికి సభలో ఒక లక్షరూపాయలు వసూలయ్యెను.

సహాయమునకై లిస్బన్లో ప్రభ్వి విజ్ఞాపన

రాజప్రతినిధి దంపతుల విరాళము

లిస్బన్లో ప్రభ్వి విజ్ఞాపన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6:—

లిస్బన్లో ప్రభ్వి నేటిరాత్రి ఆల్ ఇండియా రేడియో స్టేషనునుండి బ్రాడ్‌కాస్టు చేయుచు నిట్లు తెల్పెను:—

రెడ్‌క్రాసు వారములో ప్రజలు రెడ్‌క్రాసు సంఘమునకు ద్రవ్య సహాయము గావింపవలెనని యిటీవల నేను విజ్ఞాపనము గావించి యుంటిని. బెంగాలు ప్రజలకు మహోపద్రవము వాటిల్లి యుండుట చే తత్సంఘమునకు సహాయము చేయవలెనని మరల నేను కోరవలసి వచ్చినది. ఆహారము లేకపోవుటచే నిదివరకే చాలామంది మృత్యుదేవత వాతబడిరి. పత్రికలలో ప్రచురింపబడుచున్న జోక్యములవల్లను, ఇతర వార్తలవల్లను మనమందరి నీరై పోవుచున్నది. ప్రజలసహాయార్థము భారీయెత్తున ప్రయత్నములు జరుగుచున్నవి. ఐనను యిట్టి దుస్థితిలో ప్రతిక్యక్తి, ప్రతి ధర్మసంస్థ తోడ్పడు టవసరమని నేను తలచుచున్నాను.

రాజప్రతినిధి దంపతుల విరాళము

బెంగాలు ప్రజల సహాయార్థము రాజప్రతినిధి దంపతులు భారత రెడ్ క్రాసు సంఘమువారికి 5 వేల రూపాయలు విరాళ మొసంగిరి.

మార్వారీసంఘసహాయము

బెంగాలీ ప్రజల సహాయార్థము మార్వారీ రిలీఫ్ సొసైటీకి యింతవరకు 8,50,000 రూపాయలు వసూలయ్యెను. ఈ సంఘము వారు 15 ధర్మసత్రములనేర్పరిచిరి. త్వరలో మరికొన్నిటి నేర్పరుపనున్నారు. చవకధరలకు రోజుకు ఒకలక్ష బరోటాలు పంచిపెట్టు 15 బరోటా రుకాణములను సభవారు నడుపుచున్నారు. ఈ ధర్మకార్యమునకు ప్రజలు 10 లక్షల రూపాయలొసంగవలెనని సంఘమువారు విజ్ఞప్తిగా వించియున్నారు.

రష్యా యుద్ధములో ఆఖరు ఘట్టం?

రూరుపై విమానదాడి

ఘానెలులో మూడుశత్రు జలాంతర్గాముల నాశనం

లండను, సెప్టెంబరు 5:—

విమానమంత్రిత్వశాఖ ప్రకటన యిట్లు వెలువడుచున్నది.

నిన్నరాత్రి బ్రిటిషువిమానాలు రూరు రైలుమార్గందులలోని లక్ష్యములపై ధాడివెడలి బాంబులు పడవేసెను. నాకా విమానాలు ఘానెలులో మూడు యీ బోట్లను నాశనమొనర్చెను.

అమెరికా విమానాలు యీవారాళ వేకువజామున బెల్జియమునందు ఘెంటు అను చోటయుండే రైల్వేయార్డులను బాంబు చేసెను. ముంచిఫలితాలు తెలియవచ్చెను తరువాత బ్రిటిషు విమానాలు హాలెండులో వోయెన్సుడెర్టు విమానాశ్రయంపై దెబ్బ తీసెను. కొన్ని శత్రువిమానాలు మనవాటిని ప్రతిఘటించెను. ఆరుశత్రువిమానాలు నష్టమయ్యెను. మనవిమానాలలో రెండు కన్పించలేదు.

ఇటలీపై బాంబుదెబ్బలు

ఒకపక్షంరోజులుగా మిత్రవిమానాలు ఇటలీ అగ్రమునిమీద జరిపిన అత్యంత ఉగ్రమగు దాడులనూలమున ఇటలీలోని రైల్వేలు విశేషముగా శిథిలమైనవి. ఆనష్టము అనుకొన్నదానికంటె ఎక్కువగా నున్నట్లు ఫ్రాంకుఫర్టులు దెలుపుచున్నవి.

మిత్రవిమానాలు ఇటలీ దక్షిణాగ్రభాగమున లక్ష్యములను విరివిగా బాంబుచేసెను. శత్రుప్రతిఘటన యుండలేదు. అని ఆజ్జియర్స్ రేడియో దెలిపెను.

నేపుల్సు ఏరియాలో రోడ్లు రైల్వేమార్గాలను దూరగామి పోరాటవిమానాలు తీవ్రముగా బాంబుచేసెననియు ఘోరమిదనుండిన విమానాలకు రైలుబండ్లకు నూటిగా దెబ్బలు తగిలెననియు ఆజ్జియర్స్ రేడియో దెల్పెను.

స్మోలెన్స్కువద్ద గొప్ప పోరు

రష్యన్లు డినీపరు చేరువలో

మాస్కో, సెప్టెంబరు 5:—

ఉత్తర రష్యాలో మాస్కో స్మాలెన్స్కు-మార్గమున స్మాలెన్స్కు-ప్రాంతమున యుద్ధము యూక్రేనులో జరుగుచున్న బ్రహ్మాండమైన యుద్ధమున కేమాత్రము తీసిపోదు. ఇచ్చట జర్మను రక్షణశ్రేణుల మధ్యగుండా చొచ్చుకొని పోవుటకు యత్నించు రష్యనుసేనను ఆపుటకు జర్మనులు పైగరు టాంకులను ఫర్డినాండు ఫిరంగుల విశేషముగా వాడుచున్నారు.

దక్షిణరష్యాలో ఉత్తర యూక్రేనులో రిల్స్కు స్టూఖోవులమధ్య స్థిరపడి ముందుకుజనిన రష్యనుసేనలు డ్నీపరునదికిసమీపమునున్న చెర్నిగోవ్ రాష్ట్రములో ప్రవేశించి పోరు సలుపుచున్నవి ఇచ్చటి రష్యను సేనకు, నీపరునదిమీద ఇంకను దక్షిణమునున్న కీవునగరము సరిగా 130 మైళ్ల దూరము.

నీపరునది మ్రోటుఖ్యము

నీపరునదిమీదనున్న స్థలములే దక్షిణ రష్యాలో శత్రువుకు పడమరగానగల ఆఖరు రక్షణశ్రేణియని చెప్పవచ్చును. నీపరునదీ తీరమును కీవుతోసహా పట్టి వేసిన చో ఇంకను పడమరగల యూక్రేను భాగము సులభముగా వశమగును. యూక్రేను దాటిన పోలాండు మిందలు, రష్యాదేశము ఆఖరు.

ఉత్తరరష్యాలో స్మాలెన్స్కును పట్టుకొనిన, ఇదేదళముగా రష్యా సరిహద్దువరకు శత్రువును సెట్టుకొనుచుపోవుటకు వీలుకలదు.

యూక్రేను రంగం

ఉత్తర యూక్రేనులో డ్నీపరువంకకు, రష్యను పురోగమనమను చాలా ముఖ్యమను విశేషము. డ్నీపరునదికి ఉపనదియగు డెస్నా వద్ద కాన్‌టాపుకు ఉత్తరమున పోస్టాక్ ప్రదేశము యుద్ధభూమియైనది. కాన్‌టాపు పతూర్పున రష్యనులు సీం నదిని దాటిరి. జర్మనులు నేన చాలకతను ఇంజనీరు దళములను గూడ పోరాటమునకు పంపుచున్నారు. తమ విమానదళములను గూడ ఇచ్చటికి ఎక్కువగా తెప్పించుచున్నారు.

కాన్‌టాపుకు ఉపద్రవం

డెస్నానుండి ఖీలు సీం నదికి సమీపమున గల కాన్‌టాపు రైల్వేజంక్షనుకు ఉపద్రవము హెచ్చినది. ఇది బ్రియాన్స్కు రైలుమార్గము కర్స్కు-కీవు రైలుమార్గము కలియుచోట గనుక కాన్‌టాపుకూడ రష్యనుల లక్ష్యములలో ఒకటి. పారీ పట్టణమునకు 18 మైళ్ల దూరమున నున్నారు. మానటాపు కాన్‌టాపుల మధ్యదూరము చాలా తక్కువ. కారోపుపట్టణమును ఆక్రమించుటవల్ల రష్యనులు కాంటాపును చాటిపోయినవారైరి. త్వరలో మనకును మళ్లి ఆపట్టణమును చుట్టివేయగలరు.

కాబట్టి ఉత్తర యూక్రేనులో డ్నీపరు నదివద్దనున్న చెర్నిగోవ్ రాష్ట్రములో చొచ్చుకొని వచ్చుట యు, డ్నీపరునది యొక్క ఉపనదులవద్ద ముఖ్యస్థలముల స్వాధీనమును, రష్యనులు విజయప్రదముగా నిర్వహించుచున్న కార్యక్రమము.

వర్షారంభము

ఇచ్చట వర్ష ఋతు ప్రారంభమూ చనగా వర్షములు కురిసినవి. ఐనప్పటికిని, రష్యనులు సేనలను సప్లయి లను విచ్చలవిడిగా యుద్ధస్థలములకు తెచ్చిచేర్చుచున్నారు. వర్షమును లక్ష్యపెట్టుటలేదు.

ఖార్కావు ప్రాంతము

యూక్రేను మధ్యప్రాంతమునఖార్కావు ప్రాంతమున ఖార్కావుకు సైరతిగా యుద్ధము తీక్షణత వహించినది. మెలెఫానుండి జర్మనులను తరిమివేసి రష్యనులు క్రాస్నోగ్రాదు జాపారలీలదగ్గరకు వచ్చుచున్నారు. ఇక్కడ రష్యనులు చేకూర్చు కొను విజయములు దక్షిణ రష్యాలో వారుపైచేయి యగుటకు అత్యంత సహాయకారులు కాగలవు.

స్టాలినోలోని శత్రుసేనకపాయము

యూక్రేను ఆగ్నేయభాగమున స్టాలినోకు 25 మైళ్లదూరమునున్న గార్లికోవును జర్మనులు ఖాళీచేసిరి. రష్యాలో కెల్ల బొగ్గు ఇనుము విశేషముగా పొరుగు చేరువుగల స్టాలినోపట్టణములోని శత్రుసేనకు ఉచ్చులు బిగింపగలవు.

ఈ ప్రదేశమున రష్యనులు ఆర్టిమోవస్కు పట్టణమునుండి శత్రువును తరిమివేసిరి ప్రక్కలనుండి చుట్టివేసి లూగాన్ పట్టణమును తమ ఆధీనమొనర్చుకొనిరి.

ఇక్కడ రష్యనులు చూపుచున్న సాహసము నిరుపమానము. జర్మనుసేనలలో జొరబడి వాటివెనుకకు చేరి వాటికి సప్లయిలు వచ్చుమార్గములను ఆటంకపరచుచున్నారు.

మాస్కోరంగ దక్షిణభాగమున బ్రియాన్స్కున కుత్తరమున కీవుకు పడమర శత్రుసేనలను రష్యనులాంకులు చెదరగొట్టినవి.

టర్కీనావకు మొట్టమొదటి దెబ్బ

ఇస్తాంబుల్, సెప్టెంబరు 5:—

కిర్లోసెయిన్ అనే టర్కిష్ మోటారు నావపై ఏవో అయిదు విమానాలు దాడి సలిపెనని యీయు, ఆ బాంబుదెబ్బలు మరఫిరంగుల దెబ్బలకు సరియైన యీ నావ కాపు ఉను యీయిజిస్ చేపు చేరుకొన్నదనియు తెలుస్తున్నది. ఆ నావలోనివారిలో ఒకడు చనిపోయినాడు. ఇద్దరు గాయములతో తేబడిరి. టర్కిష్ జాతిపై విమానదాడి జరుగుట కిదియే మొదటిపర్యాయము.

నికోబారు ద్వీపములపైన అమెరికా విమాన దాడులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:—

అమెరికను విమానాలు సెప్టెంబరు 4 వ తేదీని మాండలేవద్ద మెయిమ్యోలోని రైల్వేయార్డుల బాంబుచేసెను. అక్కడ ఇంజను షెడ్డులకు రైల్వేబండ్లకు అపారనష్టం కలిగెను. మరికొన్ని విమానాలు సెప్టెంబరు 3 వ తేదీని కోబార్ దీవుల లక్ష్యములపై దెబ్బతీసెను. అనేక బాంబులు సమీపంగా తగిలెను.

అదేరోజున ఇరవాడిలో ఒక పడవ ధ్వంసం గావింపబడెను.

అన్నివిమానాలు భద్రముగాతిరిగివచ్చెను.

బర్మావిూద ఆర్. ఏ. యఫ్. దాడి

సెప్టెం 4 వ తేదీని ఆర్. ఏ. యఫ్. విమానాలు బర్మామీద విస్తారముగా బాంబులు వేసి హెంజాడానుండి తేసిక్ వరకు రైల్వేమార్గాలను నాశనమొనర్చెను. నట్మా రైలుస్టేషనుకు చాలానష్టం కలిగెను.

గ్యాసాండోవే అను స్థలాలపై కూడా బాంబులు విసరబడెను.



హూనాన్ సింధుశాఖ కోస్తాలో మిత్రసేనలు దిగెను

న్యూగినీ ఉత్తరకోస్తాయందు కొత్త ఆక్రమణ

పైరుతి పసిఫికు కార్యాలయం, సెప్టెం:—

జనరలు మెకార్థరు కార్యాలయంనుండి యీ క్రిందిప్రకటన సోమవారంనాడు వెలువడెను.

న్యూగినీ ఉత్తరకోస్తాలో హూనాన్ సింధుశాఖ తీరమందు మిత్రసేనలు శనివారంనాడు దిగెను. ఈ స్థలము లే అనే చోటికి తూర్పుగానున్నది. ఈ సింధుశాఖ దక్షిణమున సాలమోవాపరకును, ఉత్తరమున ఫిన్‌స్చుహేఫెనుపరకును విస్తరించియున్నది. మిత్రసేనలు దినుటకుగాను మనవిమానాలు, నావలు విశేషముగా గుండ్లను ప్రేలుస్తూ ఎక్కువగా తోడ్పడెను.

శత్రుపైకము ఏమరుపాటున నుండినపుడు యీ దాడి జరిగిన కారణమున వారు ప్రతిఘటన నొసగలేకపోయిరని జనరలు బ్లామీగారు చెప్పిరి. మిత్రసేనలు కొంత స్థలము ఆక్రమించుగొన వీలగునట్లు చేయుటకు నాకా ఫిరంగులు లే ప్రదేశంమీదికి దెబ్బ తీస్తూయుండెను.

ఈ కొత్తస్థలమున మిత్రసేనలు దిగినందున లే ప్రదేశమునగల శత్రుసేనలకు సప్లయిలు లేకగొట్టబడెను. వాటికి యితర చోట్లనుగల శత్రుసేనలతో సంబంధము యుండుటకు మార్గాలు వీలులేదు.

బర్లిన్‌లో పోలీసుఅధికార్లపై తిరుగుబాటు

స్టాకుహోం, సెప్టెంబరు 5:—

సెప్టెంబరు 2 రాత్రి బర్లిను పై జరిగిన విమానదాడికి అనంతరము ప్రజలు నూర్లకొలది పోలీసులు గెస్టాపో అధికారులు యితర ప్రభుత్వోద్యోగులపైకి దౌర్జన్యమునకు గడంగిరి. తత్ఫలితముగా కొందరు చనిపోవుట జరిగెను.

ఇండియానుగురించి ఆంగ్లేయుల అజ్ఞానం

చిన్నదొరైగారి రేడియో ప్రసంగం

లండను, సెప్టెంబరు 5:—

చిన్నదొరైగారు మొన్నరాత్రి 'ఒక భారతీయుడు బ్రిటనువంక చూస్తున్నాడు' అనే విషయమునుగురించి బి. బి. సి. హూను సర్వీసుసుంచా రేడియోలో మాట్లాడుతూ బ్రిటనులో సామాన్యప్రజలకందరికిన్నీ యీలాగు వకవిజ్ఞప్తిని చేశారు.

చిన్నదొరైగారు బ్రిటను దేశమందంతటను సంచారంచేసి అనేక సభలలో యిండియానుగురించి ఉపన్యాసాలను చేశారు. బ్రిటిషుసేనలకు చేరినవారియెదుట ప్రత్యేకంగా 100 సభలలో వీరు ఉపన్యాసాలను యిచ్చారు. బ్రిటనులో అన్నిచోట్లను సామాన్యప్రజలున్నూ సేనలకు చేరిన వారున్నుకూడా యిండియాను గురించి సాకల్యంగా తెలుసుకోవాలనే మనః పూర్వకంగా కోరుకుంటున్నారు. కానీ వీరిలో చాలామందికి యిండియాను గురించి సరిగా తెలియదు. మరికొందరికి అసలే తెలియదు. అని వీరు తన్నడిగిన ప్రశ్నలవల్ల తాను తెలుసుకో గలిగానన్నిన్నీ 200 యేళ్లనుంచి ఇండియాకున్నూ బ్రిటనుకున్నూ సంబంధం వుండినప్పటికిన్నీ బ్రిటనులో మిక్కిలి హెచ్చుమందికి ఇండియాను గురించి యేమీ తెలియకపోవడం తుంతవ్యం కాదనిన్నీ దీనివల్లనే శత్రువులు ప్రచారం చెయ్యడానికి వారికి యెక్కువ అవకాశాలు కలిగాయనిన్నీ చిన్నదొరైగారు చెప్పారు.

బల్గేరియా రీజెంటు

రోము, సెప్టెంబరు 5:—

॥ శ్రీ॥ బోరిస్ రాజు హోదాను సైనిల్ రాకుమారుడు బల్గేరియా ప్రధాన రీజెంటుగా నుండునని యు ఇతడు కూడా జర్మనుల పట్ల అభిమానము కలవాడే యనియు బుకారెస్టులో కరెంటెల్ అను వార్తా పత్రికకు సమాచారము తెలిసిందని రోము రేడియో యీ దినము వెల్లడించెను.

బ్రిటిషు సేనలు పామీరా ప్రవేశించెను

ఇటలీ నౌకాదళము టారంటో వదలి పోయెను

లండను, సెప్టెంబరు 5:—

దక్షిణ ఇటలీలో బ్రిటిషుసేనలు దండెత్తిన కలాబ్రియాలో బ్రిటిషు పురోగమనము అతిశీఘ్రగతి కొనసాగుచున్నది.

కలాబ్రియా పడమటికోస్తా

కలాబ్రియా పడమటికోస్తాలో, వారు బగ్నారానుండి అరుమైళ్లదూరము ఉత్తరము గావచ్చి పామీరాలో అదుపుపెట్టినట్లు జర్మను ప్రభుత్వ వార్తాసంఘము ప్రకటన చేసెను. బగ్నారా, రెడియోకు 15 మైళ్ల ఉత్తరము. బగ్నారాకు దక్షిణమున సిల్లా మిత్రవశమైనది. పడమటికోస్తాలో ఇంత శీఘ్రముగా పామీరవరకు చొచ్చుకొని పోవుట ఘనకార్యముగా పరిగణించవలెను.

తూర్పుకోస్తాలో పురోగమన సంరంభం

కలాబ్రియా దక్షిణకోస్తాలో మెలిటోలో బ్రిటిషువారిచేతికి వచ్చినది. మెలిటోనుండి కలాబ్రియా తూర్పుకోస్తాచేరుకొని ఆకోస్తా వెంబడి ముందుకు సాగుటకు వీలుండును. ఇచట శత్రువు తాను ఖాళీచేసిన స్థానములను, రోడ్లను ధ్వంసముచేయుటచేత బ్రిటిషువారి పయనము కొంచెము ఆలస్యమగుచున్నది. చాలామంది వారికి ఖైదీలుగా చిక్కిరి. ఖైదీలలో చాలామంది ఇటాలియనులే.

కలాబ్రియా లోపలిభాగము

సిసిలీలో దండయాత్ర సాగించిన విధానమునే మిత్రమండలి యిచ్చట అవలంబించుచున్నది. కోస్తాలను పొందుట ఆక్రమించుటకు, అచ్చటనుండి లోపలకు త్రోసికొనివచ్చుటయు, ఈపద్ధతియొక్క విశేషము కమాండోలు అను ప్రసిద్ధనామము వహించిన ప్రత్యేక శిక్షణగల చిన్నచిన్న బ్రిటిషు సైనికదళములు మొదట శత్రువును అవలంబించి ప్రధానసైన్యమునకు దారిచూపుచున్నవి.

కలాబ్రియాలో కోస్తాలనుండి లోపలి భాగములకు పోవుటకు రెండు గోదుమార్గములుపకరించును. పడమటి కోస్తానుండి తూర్పుగా పోవుగోదు మార్గము, దక్షిణకోస్తాలో ఏ లోపలో నుండి మూటిగా ఉత్తరముగా పోవు గోదుమార్గము. అయితే కోస్తాల వెబడి నడకసాగించినంత త్వరత్వరగా లోపలి భాగములో చొచ్చుకొని పోవుటకు అవకాశములేదు. కోస్తాలందు బ్రిటిషు నౌకాదళ సహాయము లభించును కాని యిచ్చట లభించదు. కనుక ఇచ్చట బ్రిటిషువారు జాగ్రత్తగా అడుగులు లెక్కించుకొనుచు ముందుకు పోవుచున్నారు. కాని తొందరపడుట లేదు. బ్రిటిషు నౌకాదళము యొక్క తోడ్పాటు ఎంత సహాయకారియో బాగా తెలిసినది. పడమటి కోస్తాలో వెల్లారో సిల్లాలలోని శత్రుబలమును బ్రిటిషు నౌకాదళము ఫిరంగుల కాల్పులచే ధ్వంసము చేయుటవల్లనే వారంత శీఘ్రముగా పామీరవరకు పోవుటకు వీలైనది.

బగ్నారానుండి తూర్పుగా లోపలి భాగమునకు పోవుమార్గమున అస్ప్రోమాంటే పర్వతశ్రేణిని బ్రిటిషుసేన చేరుకొనుచున్నది.

ఇటాలియనుల అశ్రద్ధ

ఇంతవరకు ఇటలీయుద్ధములో రెండు సంగతులు గోచరమయ్యెను. ఇటాలియను ప్రతిఘటనము నామమాత్రముగా నైనను లేదు. జర్మనులు రోడ్లు పాడుచేయుటవల్ల కలుగు ఆటంకము తప్పితే సేనలవల్ల ఎచ్చటను ఆటంక మేర్పడలేదు. ఇంతకన్న వింతయైనదేమనగా ఇటాలియనులు బాంబులవల్ల పాడైన పంతెనలను రైలుమార్గములను మరమ్మతు చేసికొనుటలేదు. ఇది జర్మనులకు మిత్రమండలికి జరుగుచున్న యుద్ధమనియు దానితో జోలి తమ కెందుకనియు తలచినట్లున్నది. ఈఅశ్రద్ధకారణమునుచిన, ఇటలీ నిష్కర్షవరకు యుద్ధము చేయదనియు త్వరలోనే లొంగిపోవుననియు ఊహించుటకు ఆధారములకలదు.

జర్మనుసేనలైనను ప్రతిఘటించుటలేదు. రోడ్లు పంతెనలు పాడుచేసి వెనకకుపోవుచే, అది ఇంతవరకు అవలంబించిన యుద్ధతంత్రము. పాడుచేసిన చోట్లను బాగుచేసి మార్గము కల్పించుకొనుటే బ్రిటిషువారు పడుచున్న శ్రమయని రాయిటరు ప్రతినిధి చెప్పుచున్నాడు. పంతెనలను రోడ్లను మరమ్మతుచేయుట, కొండప్రదేశములలో దారులు

(4.వ పేజి చూడుడు)

బాల్కనులదండయాత్ర ఆలస్యంకాదు

జర్మనీనిస్సహాయస్థితి

అంకారా, సెప్టెంబరు 5:—

అత్యం అను ఇస్తాంబుల్ వార్తాపత్రిక యీలాగు వ్రాసెనని రేడియోలో యీరాత్రి ప్రకటింపబడెను. మిత్రసైన్యాలు రాబోవు వసంతలెబుతువువరకు బాల్కనుల దండయాత్రను ఆలస్యమొనర్చునని తలచవచ్చును. శత్రు నిరోధయుద్ధమును సాగించుటకుకూడా యీపుడు జర్మనీకి కష్టంగానే యుండును. వారు స్వరక్షణానికే యుద్ధం చేయవలసిన తరుణమొస్తున్నదైయున్న కారణమున డాన్యూబువదనై విమానదాడులు ప్రతిఘటించుటకు వారికి శక్తియుండదు. నేపుల్సురోము సట్టణాల ఆక్రమణ రాజకీయముగా గొప్ప మార్పులు కలుగచేయవచ్చును. ఇటలీ ఆక్రమణ పూర్తికాగానే యుద్ధము గడ్డుదశకు వచ్చును.

లూయిమవుంటు బాటను ప్రభువు

ఢిల్లీలో కేంద్రకార్యాలయం ఏర్పరచుకొనెదరా?

లండను, సెప్టెంబరు 4:—

ఈవారం ప్రారంభమున కనడానుండి ఇంగ్లండుకు తిరిగివచ్చిన లూయిమవుంటు బాటను ప్రభువు ఇంగ్లండులోని సైనికాధికారులతో సంప్రదింపులు జరుపుచున్నారు. సెప్టెంబరు నెల మూడవవారము వరకు ఈసంప్రదింపులు ముగియవనియు ఈనెలాఖరుకు కానివీరు బ్రిటను నుండి ప్రయాణ మగుటకు వీలుండదనియు తెలియుచున్నది. వీరు ప్రాచ్యప్రాంతానికి వచ్చి నూతన అధికారమును స్వీకరించిననే సాధ్యమైనంత త్వరలో మార్షలు చాంగ్‌కైషేక్ గారిని కలసికొని మాట్లాడెదరని తెలియుచున్నది. మవుంటు బాటను ప్రభువుగారు తమ కేంద్రకార్యాలయమును ఢిల్లీలో నేర్పరచుకొనెదరని ఊహింపబడుచున్నది.

యుద్ధసేవల ప్రదర్శనం
మద్రాసు.
భారత ప్రభుత్వపు టెక్నికల్ ట్రెయినింగు స్కీము

ఈ ప్రదర్శనాన్ని సందర్శించువారిలో, భారత ప్రభుత్వపు టెక్నికల్ ట్రెయినింగ్ స్కీములోచేరి వెంటనే శిక్షణపొందనభిలషించు అభ్యర్థుల సౌకర్యార్థమై, ఈ ప్రదర్శనములో టెక్నికల్ ట్రెయినింగ్ సెక్షన్ వద్ద, నేషనల్ సర్వీసు లేబర్ ట్రిబ్యునల్ వారి అసిస్టెంటు పబ్లిసిటీ ఆఫీసరు గారు నియమింపబడియున్నారు. వారు అభ్యర్థులను సెలెక్టుచేసి, వెంటనే పనిలో ప్రవేశపెట్టుదురు.

వి. రామకృష్ణ, ఐ. సి. ఎస్.,
చైర్మన్,
నేషనల్ సర్వీసు లేబర్ ట్రిబ్యునల్, మద్రాసు.

కావలెను

సెకండరీ గ్రేడు ట్రెయిండు టీచర్లు
నెల 1-కి రు. 20/- జీతముపైన (కఅవు భత్యము గాక) కావలసియున్నది. వలయు వారు ఈ దిగువ అడ్రసుకు వ్రాసికొనవలెను.
బి. సుబ్బరాయుడు,
మేనేజరు.
కడప, 2-9-43 } శ్రీ శారదా నిలయం హైయర్ ఎలిమెంటరీ స్కూలు.

గొప్పరకము సిగరెట్లు, బూట్ పాలిష్, సిరా, పెట్రోలు, & కిరోసిన్ బిళ్లలు, మంచివూలు, గడియారాలు, వగైరాలకు ప్రతిపట్టణములోను ఏజెంట్లు, సబ్ ఏజెంట్లు, ఆర్గనైజర్లు ఇన స్పెక్టర్లు కావలెను. వరతులు వగైరాలకు వ్రాసి తెలిసికొనుడు. F 1 (2-85)
FEDERAL INDUSTRIES,
P. B. 330, LAHORE.

ప్రకటన

నా భర్తగారు అయిన కృష్ణాజిల్లా నూజివీడు తాలూకా, నూజివీడు గ్రామ కాపురస్తులు, వైశ్యులు, వలివేటి సర్వయ్య గారి కుమార్డు వీరభద్రుడు గారు తమ తాలూకు యావదాస్తిన్ని నాకు సంపూర్ణ హక్కులతో సంక్రమింపచేస్తూ ది 11-9-1938 తేదీ గల రిజిష్టర్డు వుయిలును వ్రాశియిచ్చి వారు. అదియే ఆయన వ్రాసిన ఆఖరు వుయిలు అయివున్నది. ఆయన వృద్ధుడున్ను, మతిస్థిరము లేనివారున్ను అయిన ఆవుకొకమును తీసుకుని, ఆయనను మభ్యపెట్టి యితరుల నా విరోధులు కొన్ని తెల్లకాగితముల పయిన ఆయన సంతకములు తీసుకున్నట్లు నాకు తెలియవచ్చినది. అట్టి కాగితముల పయిన యెవరు ఏమి సృష్టించినను అవి నన్నుగాని, నా ఆస్తిని గాని బైండుచేయనేరవు అని యిందుమూలముగా తెలియపరచడమయినది.

వలివేటి వెంకటసుబ్బమ్మ వ్రాలు.
నూజివీడు, ది 27-8-43.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవీమహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు 1/12/- సంగీర ఫలితం నెలవారీ రు 2.
పండిత సేమాని సోమేశంశర్మ, కాకినాడ

తపనాషి (క్వినోఫేజి)
అనేకమంది సివిల్ సర్జనులచేతను ఐ. ఎం. ఎస్. ఆఫీసర్లచేతను నెత్తురు పరీక్ష చేయబడినతరువాత అన్నిరకముల మలేరియా జ్వరములకు 'క్వినైను' బదులుగా వాడవచ్చునని రుజువు కాబడియున్నది.
శర్మన్ మెడికల్ హౌస్, లుధియానా
SHARMAN MEDICAL HOUSE,
LUDHIANA. (Pb.)

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి.
ప్రకటన
ఔషధములను తయారుచేయు దినుసులన్నిటికిని ధరలు విపరీతముగ పెరిగిపోయినవి. అందుచే మేముకూడ కొన్ని మందులకు ధరలను కొద్దిగ హెచ్చింపవలసి వచ్చినది. మరియు జనరలుగ ఇచ్చుచున్న రెండు అణాలు కమీషనును కూడ తగ్గించడమైనది. గాన ఈవిషయము అందరకును తెలియపర్చడమైనది.
ఇట్లు
డాక్టర్ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

సౌత్ ఇండియా కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్.
హెడ్డాఫీసు : మద్రాసు.
అనంతపూరు, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలలో ధారాళమైన కమీషను పద్ధతులపైన చీఫ్ ఏజెంట్లు ప్రత్యేక ఏజెంట్లు, సాధారణ ఏజెంట్లుగా పనిచేయుటకు, పలుకుబడి, సమర్థత, అనుభవము గల వారు కావలెను.
వి. వెంకటాచలం, ఎం. ఎ. బి. ఎల్.,
సెక్రెటరీ.

గంటలపంచాంగం

స్వభాను సం॥ భాద్రపద శు॥ అష్టమి 1943 సం॥ సెప్టెంబరు 7 మంగళవారం
మం॥ అ రా 2-11 అమా ఉ 8-28 తర్వాం మ 1-53 ల 3-26 కు.
శు॥ సప్తమి సెప్టెంబరు 8 బుధవారం
బ్రు॥ స రా 12-18 జ్యేష్ఠ ఉ 7-39 తర్వాం మూల తె 6-33 మ 3-16 ల 4-48 కు.

ఆంధ్రపత్రిక
స్వభాను సం॥ భాద్రపద శు॥ సప్తమి
సోమవారము

ఇండియా - ఆంగ్ల సామ్రాజ్య తత్వం

"ఎంత అసత్యమునైనను సరే, చెవినిల్లు కట్టుకొని నిరంతరం పదే పదే చెప్పుచున్న యెడల, ప్రజలు తుదకు భ్రమించి విశ్వసించి తీరెదరు"ని, ఆధునిక ప్రచార పద్ధతులలో ప్రవీణులగువారి సిద్ధాంతం. భారత దేశమునందును, ఇతర దేశములయందును తమ సామ్రాజ్య తత్వమును సమర్థించుకొనుటకు బ్రిటిషు నాయకులు గావించుచున్న ప్రచారమును గాంచినయెడల, ఈ సిద్ధాంతమునే వారు పూర్తిగ ననుసరించుచున్నటుల గనుపించుచున్నది. నిజముగ తమ కీదేశములపై పరిపాలనాధికారమును చలాయించు వాంఛ ఇసుమంతయైన లేదనియు, అచటి ప్రజలు తమలోతాము కలహించుకొనుచు, పరిపాలనాధికారమును స్వీకరించుట కంగీకరింపక పోవుటచే, గత్యంతరము లేక తామా దేశముల పరిపాలింపవలసి వచ్చుచున్నదనియు, బ్రిటిషునాయకులు అమెరికాయందును ప్రపంచమునందితర దేశములయందును సాగించుచున్న ప్రచారమే ఇందుకు నిదర్శనము. బ్రిటిషుప్రభుత్వ ఉపప్రధానియు, అధినివేశ శాఖామంత్రియు నగు సి. ఆర్. ఆట్లీగారు మొన్న గావించిన ప్రసంగమునందు "బ్రిటిషు సామ్రాజ్యమునందలి పాలిత దేశములకు స్వపరిపాలనాధికార మొసగుటకు గల ప్రబలమగు ఆటంకము— అచటి ప్రజలు తమలో తమ విభేదములు సర్దుకొనజాలక పోవుటయేగాని, ఇతరుల వ్యవహారములలో జోక్యము గల్గించుకొను హక్కును వదలుకొనుటకు—బ్రిటిషు అయిష్టత గాదు" అని నుడిపినపుడు, ఆట్లీగారా పాతపల్లవినే ఆలాపించిరి.

కాని, ఆట్లీగారి సందర్భమున తన వాదమునకు "భారత దేశమును" ప్రబల నిదర్శనముగ నుదహరించుటలో చాల అవివేకముగ వ్యవహరించిరని చెప్పకతప్పదు. సామ్రాజ్యము నందలి ఇతర దేశముల లోని పరిస్థితులు ప్రపంచమునకు తెలియక పోవచ్చును. కాని భారత దేశపు స్థితియు, బ్రిటిషు రాజకీయ నాయకులీ దేశము ననుసరించుచున్న "విభేదముల కల్పించి పరిపాలించు" రాజనీతియు, ప్రపంచమంతకు నీసరికి సుపరిచితమే. బ్రిటిషువారు ప్రవేశింపకపూర్వముభారత దేశమునందును, సింహళము బర్మా మొదలగు దేశములందును ప్రజలు అన్యోన్యముగనే వసించుచుండిరి. వారిలోవారి కచ్చటచట వివాదములున్నను, అవి ఆంగ్లదేశమున ప్రజలకు గల అంత ద్విభేదములకంటె యెక్కువైనవిగావు. స్వపరిపాలితములగు ఇతర దేశములలో ఇప్పటికిని ఇట్టి విభేదము లనేకములు లేకపోలేదు. అంతమాత్రమున ఆ దేశములకు స్వపరిపాలన యుండరాదని గాని, ఆ దేశము నాంగ్లజాతీయులే పరిపాలింపవలెనని గాని అట్లీగారనెద రనుకొనము. ఈ సిద్ధాంతమునే అనుసరించుచో, అమెరికా సంయుక్త రాష్ట్రములు గాని, దక్షిణాఫ్రికా గాని ఇప్పటికైన స్వపరిపాలనాధికారమును బడయగల్గెడివా? అమెరికాలో భిన్నజాతులు, విభేదములు లేవా? అచటి నీగ్రోలకు శ్వేతజాతులకు గల విభేదములకంటె ఎక్కువ కలహములెక్కడ నున్నవి. దక్షిణాఫ్రికాలో దేశీయులకు బోయర్లకు, ఆంగ్లేయులకు గలవిభేదములు తక్కువైనవా? ఈ దేశములు స్వపరిపాలన లభించినతోడనే, ప్రజలలో విభేదములు తగ్గిపోవుట యేమి? స్వపరిపాలన నొసగకుండ బ్రిటనే పరిపాలించుచున్న ఇండియావంటి దేశములలో ప్రజల అంతఃకలహమును రాను రాను అధికమగుచుండుటకు కారణ మేమి? ఇతర దేశములయందలి ప్రజలలో కొంతలైన నీ ప్రశ్న నడిగెద రనువిషయము-ఆట్లీగా రూహించుకొనిరా? అంతియగాక- భారతీయులందరేకమై అడిగినను గూడ భారతదేశమునకిపుడు జాతీయప్రభుత్వము నొసగనుద్దేశింపలేదని క్రిప్సు స్పష్టముగ ప్రకటించి యుండలేదా! దానినీ, భారతీయులలో ఏకీభావము లేకపోవుటేస్వపరిపాలన నొసగుటకుగల ఆటంకమను తమ ప్రకటననూ, ఆట్లీగారెటుల సమన్వయ పరచెదరు.

అమెరికాయందు, అప్టన్ సింక్లేర్ వంటి సుప్రసిద్ధ రచయితలు గూడ, ఇట్టి బ్రిటిషు ప్రచారమున కెరయగుట విచిత్రము. భారతదేశమిపుడు స్వాతంత్ర్యమును గోరుట "పొరపాట"ని ఇతడు బొంబాయి యందలి అభ్యుదయ రచయితల సంఘమునకు వ్రాసెనట. రాయిటరావార్తను అతిభద్రముగ ప్రచురార్థము ప్రపంచమందలి పత్రికలకు పంపెను. జపానువారు చాలక్రూరులనియు, బ్రిటను దాస్యమునుండి తప్పించుకొని జపాను దాస్యమునబడుట "కాలుచున్న పెనమునుండి మండుచున్న మంటలలో పడి"నట్లగునని సింక్లేర్ గారి హితవు. స్వాతంత్ర్య ప్రియులమని చెప్పుకొను అమెరికానుండి ఇటీవల వచ్చుచున్న ఇట్టి సందేశములను హెచ్చరింపులను, ఆయా చితమగు సలహాలను, భారతీయులర్థము చేసుకొనజాలనివారు గారు. పారతంత్ర్యబాధలు సింక్లేరుగారికి తెలియక పోవచ్చును. కాని, భారత దేశమునకు వెంటనే స్వాతంత్ర్యమును గోరుచున్న అజాద్, నెహ్రూ, మహాత్ముని వంటి జాతీయనాయకులకు, బ్రిటిషు దాస్యబాధలు జపాను దాస్యబాధలు క్రౌర్యములు గూడ తెలియును. కనుక మరలజపానుయొక్కగాని, మరేఇతర జాతియొక్క గాని దాస్యబంధములలో జిక్కుకొనవలెనను యుద్దేశము భారతీయుల కేమాత్రమును లేదు. అందుచేతనే కాంగ్రెసు నాయకులు బ్రిటను భారతదేశమునకు స్వాతంత్ర్య మొసగుచో, ఆ స్వాతంత్ర్య రక్షణార్థము మిత్రమండలిలోచేరి జపానుపై సంగ్రామమునుసాగించెదమని ప్రకటించియుండిరి. కనుక సింక్లేరుగారు దెలిపిన భయముల కెట్టి అవకాశములేదు. అంచుచే సింక్లేర్ వంటి రచయితలు తమ ప్రతిభా విశేషములను భారతీయుల "నింకను బ్రిటిషు దాస్యబంధము లందుండుడ"ని హితవొసగుటకుకంటె, పాలితజాతుల స్వాతంత్ర్య సాధనకుపయోగించుటుచితము అపుడే వారి ప్రతిభా విశేషములు చరితార్థము లగును.

బట్టలు నూలు గరిష్ట ధరలు మారవచ్చును

ఇండియాప్రభుత్వపు టెక్స్టైలు కమీషనరు ప్రకటన

మూరతు, సెప్టెంబరు 4:—
ఇండియాగవర్నమెంటువారి టెక్స్టైలు కమీషనరు అకు యం. కె. వెల్లోడి ఏ. సి. యస్. గారు అస్సోసియేటెడు ప్రతినిధితో ఇట్లు చెప్పిరి:—

బట్టలకు నూలుకు ప్రస్తుతం గవర్నమెంటువారు నిర్ణయించిన గరిష్టప్రమాణ ధరలు అవసరమైనయెడల మార్పుచేయబడును.

నూలు ధరల కంట్రోలు ఉత్తరువును అమలుపరచి తొలదికాలమే అయినది గనుక అందువల్ల ఎటువంటి ఫలిత ప్రయోజనం కలిగినదనివిషయం పరిశీలించుటకింకా తగినంత కాలం జరిగియుండలేదు. కాని ధరలను నిర్ధారణచేసిని బంధించుటవల్ల సరకు తయారు చేసేవానికి వ్యాపారంలో ప్రమాదం లేదనే నమ్మకము ఏర్పడింది. అందువల్లనే మూరతులోని ఫ్యాక్టరీలు కొన్ని తిరిగి పనిచేయుట ప్రారంభించెను. ఇవి ఇంతకుపూర్వం మూసివేయబడి యుండెను. చాలా మంచిరకపు బట్టలకు నూలుకు గరిష్ఠధరలు నిర్ణయింపబడెను. ఈ ధరలుకూడా చాలా హెచ్చుగానే ఉన్నవని తోచినయెడల కంట్రోలు బోర్డువారు ఆ విషయమును పునరాలోచించి ధరల మార్పుచేయగలరు.

బట్టలు కొనుక్కొనే వారుగాని, నూలు కొనుక్కొనే వారుగాని, తమకు కావలసిన సరకులను ఇప్పుడు నిర్ణయింపబడిన ధరలకు కొనుక్కొనజాలనియెడల, అట్టి సందర్భములకంట్రోలు బోర్డుయొక్క చొయిర్మనుకు గాని, టెక్స్టైలు కమీషనరుకుగాని ఆ విషయమును నివేదించవలెను. తగినచర్యలు బయలుపడును.

గరిష్ఠధర ప్రమాణములు గెజెట్టులో ప్రకటింపబడును. గెజెట్టులో ప్రకటింపబడిన రోజునుండియు అంతకంటె హెచ్చు వెలలకు అమ్మనయెడల అట్టిది నేరముగా భావింపబడును.

విద్యుచ్ఛక్తితో అదేమగ్గాలకు ప్రత్యేక సౌకర్యాలు

మూరతు నగర నేత పరిశ్రమ సంఘము వారి సమావేశమందు వెల్లోడిగారు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి.

కొలది మగ్గములతో విద్యుచ్ఛక్తితో పని చేసే చిన్న నేతకర్మాగారములు కొన్ని కలవు. అటువంటి నేతపరిశ్రమాగారములకు యీ నూలు కంట్రోలు బట్టలకంట్రోలు ఉత్తరువు వర్తించకుండా మినహాయించుట విషయమై నేను శ్రద్ధగా ఆలోచిస్తాను. ఈ చిన్న కర్మాగారములలో రెండుమూడు మగ్గాలు మొదలుకొని 30 లేక 40 మగ్గాల వరకు ఉంటాయి. కొన్నిచోట్ల 100 కంటె ఎక్కువ మగ్గాలుకూడా ఉండవచ్చును. ఈ మగ్గాల కార్ఖానాల కన్నింటికి సమానంగా వర్తించే మినహాయింపు సౌకర్యమును కలుగజెయ్యాలి.

అట్టి మినహాయింపు ఉత్తరువును తయారు చెయ్యడం కష్టసాధ్యం కాని, నేను బొంబాయి చేరినతర్వాత యీ విషయమై శ్రద్ధగా ఆలోచించి, నా అభిప్రాయసూచనలను కంట్రోలు బోర్డు తాలూకు కమిటికి నివేదిస్తాను.

చేమగ్గాలకు నూలుసరఫరా

ఇండియాగవర్నమెంటువారిచే ఒక స్పెషలు ఆఫీసరు బొంబాయికి త్వరలోనే వచ్చేయును. అతడు మూరతులోని చేమగ్గముల పరిశ్రమ విషయమై ప్రత్యేకంగా ఆలోచించి వారికి నూలు ఏవిధంగా ఏరీతుకు సప్లయిచేయవలెనో నిర్ణయించును.

విద్యుచ్ఛక్తిమగ్గములు

మూరతు నేతపరిశ్రమ సంఘమునకు ప్రెసిడెంటను నేటో నాగిందాస్ హరికిషన్ దాస్ భాల్వారుగారు ఇట్లు వాదించిరి.

విద్యుచ్ఛక్తితో ఆడింపబడే మగ్గములగల కార్ఖానాలు కొన్నికలవు. ఈ నేత పరిశ్రమాలయములలో అనేక దశాంతర్దశలుగా అంచెలుగా పనిపూర్తి అగుచున్నది. 13 అంచెలలో జరిగే యావత్తుపనిలో ఒక నేతకర్మయందు మాత్రము విద్యుచ్ఛక్తితో మగ్గం ఆడింపబడుట జరుగుచున్నది. కనుక యీ నేతకార్ఖానాలలో విద్యుచ్ఛక్తి ఉపయోగింపబడు చుండినప్పటికి సాధారణచేమగ్గముల కార్ఖానాలలో సమానంగానే పీటినికూడా పరిగణించవలెను. మగ్గములను ఆడించుటకు మాత్రము విద్యుచ్ఛక్తి ఉపయోగించుటవల్ల సాధారణ చేమగ్గమునకంటె ఎక్కువ వేగంగా బట్టనేయబడి ఎక్కువ సరకు తయారు అగుచున్నది. కాని మిగిలిన పనులన్నియు చేతితోనే నేయబడుచున్నది.

ఈ విధంగా విద్యుచ్ఛక్తితో నడిపించబడే మగ్గాలుగల కార్ఖానాలు విరివిగా దేశంలోలేవు. దేశం మొత్తంమీద ఉన్నటువంటి వస్త్రోత్పత్తిలో నూటికి ఒకటివంతు మాత్రమే యీ విద్యుచ్ఛక్తి మగ్గాల కార్ఖానాలయందు తయారగుచున్నది. కనుక యీ విద్యుత్తు మగ్గాలనుకూడా కంట్రోలు సంబంధనలనుండి మినహాయించుటవల్ల ఎక్కువ మార్పు ఏమున్నీ దేశంలోని వస్త్రోత్పత్తి పరిశ్రమవిషయంలో కలుగదు. కాని యీ కంట్రోలు నిబంధనల నుండి మినహాయించనియెడల, చిరకాలం నుంచి మూరతునగరంలో వర్ధిల్లుచుండిన యీ విద్యుత్తు మగ్గాలపరిశ్రమను చెడగొట్టుటయగును.

మూరతు పట్టు వస్త్రము

మూరతు సిల్కుబట్టల వర్తకుల తరపున మాట్లాడుచు, రాయబహదూరు యం. టి. కపాడియా గారిట్లు చెప్పిరి:—

నేత పరిశ్రమను ఆశ్రయించుకొనియే పట్టుబట్టల వ్యాపారంకూడా వర్ధిల్లవలసియున్నది. చేమగ్గముల కార్ఖానాలకు నూలును క్రమంగా సమృద్ధిగా సప్లయిచేయుచుండవలెను.

బెంగాలు క్షామనివారణ

శ్రీ సర్కారు ప్రసాదుల సూచనలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5:—
సర్ ఎస్. ఎన్. సర్కార్, సర్ జగదీశ్ ప్రసాద్ గారలు కలకత్తాలోని గుర్భర స్థితి నివారణకై క్రిందినూచనలు గల జ్ఞాపికను భారతప్రభుత్వ ఆహారశాఖాసభ్యుడు సర్ శ్రీ వాస్తవగారికి సమర్పించారు —

అన్నంలేక అలమటించే అభాగ్యులకు ఇంత అన్నమూ నీళ్లూ దొరకాలి. అనారోగ్యంవల్ల అశక్తులైన ఆపన్నులకు మందూ మాకూ ఇప్పించే ఆశ్రయాలను ఏర్పరచాలి. నిర్లక్ష్యతండ్రులను కోల్పోయిన అనాథ బాలబాలురను ఒకకంట కనిపెట్టాలి. ఇల్లూ సమయానికి తగ్గ సహాయంచేస్తే ఎన్నో జీవులు అసువులబాయకుండా రక్షించవచ్చు. క్షామస్మృతి వనసరించి అనాథశరణాలయాల నెలకొల్పాలి. భూపాస్త్రీలకు ఆశ్రయం కలిగించాలి. రక్షణాశ్రయాలకు చేరవేసే పూర్వం వీధుల్లో శోకవచ్చి పడిపోకుండా వీధులవెంట అన్నం నీళ్లూ కలకాంటీన్లను త్రిప్పుతూఉండాలి. ఇందుకోసం ఎ. ఆర్. పి. సిబ్బందిని పూర్తిగా వినియోగించుకోవచ్చు.

ఇల్లాంటి ఏర్పాట్లు చెయ్యటానికి పూర్వం యెక్కడెక్కడ వాళ్లకు అక్కడ తిండిలభించేట్లు చూడాలి. అల్లాంటి పక్షంలో కలకత్తాకు వచ్చే క్షుధార్తుల సంఖ్య కగ్గే సూచనలున్నయ్. వారి రాకను ఆ విధంగా ఆరికట్టవచ్చు. తిండీ తిప్పలూలేక కొంపా గోడూ వదలి కలకత్తా ముఖం పట్టినవాళ్లకు దాల్లో గంజీ కూడు దొరికేట్లు ఏర్పాట్లు చేయిస్తే అక్కడివాళ్లు అంతటితో ఆగుతారు. వైద్యాలయాల్లోచేరి, కొంత కోలుకొని, వెనక్కి వెళ్లగల శక్తికలిగినవాళ్లను ఇళ్లకు పంపెయ్యొచ్చు.

తగినసప్లయి కావాలి

ఉపరి, ఏ సహాయ సన్నాహాలైనా, సఫలం, గావాలంటే తగిన ఆహార సరఫరా అవసరం, బెంగాల్‌లో నిలవ ఎంతఉందో మాకు తెలియదు. రాష్ట్రంలో ఎంత నిలవ ఉందో బయటనుంచి ఎంత రావలసివుందో-తేల్చుకుని భారత ప్రభుత్వంలో సంప్రదించి, పరరాష్ట్రాలనుంచి ఆహారం తెప్పించటమో అల్లా వీలులేకపోతే పరదేశాలనుంచి దిగుమతి చేయించటమో జరపాలి. సైనిక దృష్ట్యాగూడా ఇది అత్యవసరం.

వంటకంలో సుళువులు

తగిన ఆహారపదార్థాలు భారతప్రభుత్వం సమకూర్చి పంపిస్తారనుకుందాం. ఏఏ జిల్లాలో ఎంత లోటు ఉందో, ఏఏ జిల్లాకు ఎంత అవసరమో వంగప్రభుత్వం భారతప్రభుత్వానికి ఒక పట్టీని తయారుచేసి పంపాలి. అప్పుడు ఆయాజిల్లా మేజిస్ట్రేట్లపేర ఆహారపదార్థాలను వారు నేరుగా పంపితే, వారి వారి ప్రాంతాల్లో వాడుకక్రమంగా ఆహారం వంపక మయ్యేట్లు చూడగలరు. ఇది చాలా సులువుగాను, త్వరగాను జరుగగలదు.

క్షామనివారణ

వంగరాష్ట్రాన్ని ఏర్పాటుకారణాలవల్లయినా క్షామప్రాంతంగా పరిగణించ వీలులేకపోతే ఫామిన్ కమీషనరు హోదా విధులుగల ఒక అనుభవంగల ఉద్యోగిని నియమించాలి. వర్ష పరవాటు వీచేకాలంలో ఉదారంగా విరాళాలు, సహాయం చెయ్యాలి. దీనికోసం తాత్కాలం చెలుతాం. 1899 లో వచ్చిన క్షామంలో ఒక ఆగస్టుమాసంలో 40 లక్షల మందికి బెంగాలు ప్రభుత్వం సహాయము చేసింది. పదికోట్లు వెచ్చించింది. దీనికితోడ నైస్రాయి క్షామనిధిని ప్రారంభించాలి. నైస్రాయి, ఆహారసభ్యుడు క్షామప్రాంతాల సంచారమునర్పాలి. 1940 లో ఆల్మోరాలో నైస్రాయి విద్యాశాఖసభ్యునితో సంచారం చేశారు. ఇది కాలవిలంబనకు అదనుకాదు. వెంటనే ఏదో చెయ్యాలి. ఒకరోజు ఆలస్యమైనకొద్దీ క్షుధార్తులబాధ అధికమౌతూ ఉంటుంది.

బెంగాలు గవర్నరు ఆరోగ్యం-అధికారుల ప్రకటన

కలకత్తా, సెప్టెంబరు 5:—
బెంగాలు గవర్నరు భవనంలోనుంచి యీవాళ మధ్యాహ్నం వెలువడిన ప్రకటనలో యీలాగనువుంది.

బెంగాలు గవర్నరు సర్ జాను హెర్బర్టుగారికి నిన్నరాత్రి ప్రశాంతంగానే గడిచిందిగాని విరిస్థితి యింకా ఆందోళనకరంగానేవుంది.

స్థానిక వార్తలు

శ్రీ మంజుభాషిణి విడుదల

మదరాసు, సెప్టెంబరు 6:—
శ్రీమతి మంజుభాషిణిగారిని వేలూరు జెయిలునుండి 15 రోజులు పెరోలుపై విడుదల చేయవలెనని ప్రభుత్వంవారు ఉత్తరువు చేసిరి.

ద్రావకంవల్ల మరణం

పురుషుపాక్కం వాస్తవ్యులాలు కుముదగల్లి అను 18 యేండ్ల స్త్రీ ద్రావకం త్రాగుటవల్ల నిన్న మరణించెను.

ఉద్యోగుల మార్పులు

టి. భాస్కరరావు నాయుడుగారు సెలవునుండి రాగానే సెప్టెంబరు 27 వ తేదీనుండి మదరాసు కలెక్టరుగా నియమింపబడిరి. ఎ. ఆర్. సి. చెట్టులేగారు చిత్తూరునకు, ఎస్. అరుణాచలంగారు కడపకు జిల్లాకలెక్టరులుగ మార్చబడిరి.

డబ్ల్యు. మిచెలుగారు రాజంపేట సబ్ కలెక్టరుగ మార్చబడిరి.

ఎస్. ఎం. హామిల్టనుగారు, ఎక్సైజు అసిస్టెంటు కమీషనరు రెవెన్యూబోర్డు అసిస్టెంటు కార్యదర్శిగను, జి. పి. తిరియనుగారు బళ్లారి ఎక్సైజు అసిస్టెంటు కమీషనరుగను మార్చబడిరి.

బి. రామయ్యగారు వ్యవసాయశాఖ డిప్టీ డైరెక్టరు సెప్టెంబరు 2 నుండి 7 నెలలు సెలవు పొందగబడిరి.

ఇ. రామనాథనుగారు ఎంప్లాయిమెంటు ఆఫీసరుగను, ఎం. వి. సీతారాంగారు సూపరింటెండెంటుగను మదరాసు సెంట్రలు రెఫ్యూజీ (శాంతిశిబిరపు) ఆఫీసులో నియమింపబడిరి. వారిస్థానే అసిస్టెంటు రిఫ్యూజీ ఆఫీసరులుగ డి. కె. సయ్యదు ఇబ్రహీంగారు, సి. కృష్ణస్వామిగార్లు నియమింపబడిరి.

ఊరువదలి పోయినవారి సంఖ్య తెలపాలి

మదరాసు రేమనింగు ఉత్తరవు నిబంధన 14 అనుసరించి యీ క్రిందిరీతిని ఉత్తరవు గావింపబడుచున్నది. ఊరు వదలిపోయిన కారణంచేతగాని లేక చావు యితర కారణాలవల్లగాని కుటుంబాలలో సభ్యులసంఖ్య తగ్గియుండినట్లయితే అట్టి వివరాలను సదుంబయజమానులు వ్రాతమూలకముగా సమీప రేమనింగు ఆఫీసరుకు తెలుపుకోవలెను. రేమనింగు ఉద్యోగులకు తెలుపబడిన వివరాలు సరిజూచుటకు వీలగునట్లు యీ పక్షంరోజులలో చెన్నపట్టణమున చనిపోయినవారి పేర్లను రేమనింగు ఆఫీసర్లకు తెలుపమని కార్పొరేషను ఆరోగ్యశాఖ సిబ్బంది కోరబడియున్నారు.

పురాణకాలక్షేపాలు

ఆర్యవైశ్య మిత్రమండలివారి యాజమాన్యమున సెప్టెంబరునెల 1 వ తేదీనుండి పతిదినము కలవల కణ్ణప్ చెట్టి వారితివారి రికి నంబరు గృహము నారాయణ మొదలియారి (జి. టి.) యందు ఉదయము 7½ నుండి 8½ వరకు భారతము (విరాటపర్వము) సాయంకాలము 6½ నుండి 7½ వరకును భాగవతము (దశమస్కంధము) ఆంధ్రభాషయందు బెంగుళూరు నివాసులగు పురాణము లక్ష్మీపతిరావుగారిచే నుపపాదింపబడుచున్నది.

నిమ్నజాతిసహాయసలహాసంఘములు

నిమ్నజాతులకు సహాయంగూర్చి ప్రభుత్వంవారికి సలహాచేయుటకు రాష్ట్రీయసంఘము, జిల్లాసంఘములు తిరిగి ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం వారు నిశ్చయించిరి. రాష్ట్రీయసంఘమునందు యీ దిగువ 7 గురు సభ్యులుగ 26-8-44 తేదీవరకు నంచురు

శ్రీ ఆర్. సూర్యనారాయణరావు, ది. ఎ. ఆర్. శ్రీనివాసను, రెవ. పాల్సే, జి. రామచంద్రరావు (గుడివాడ) ది. బ., బి. భాస్యమయ్యగారు, శ్రీమతి మీనాంబాల శివరాజు, పాము రామమూర్తి (కాకినాడ) గార్లు.

క్షామనిధి
ఆంధ్రపత్రికా కార్యాలయానికి వచ్చిన విరాళాల వివరం
మద్రాసు, సెప్టెంబరు 6:—
నేడు అందిన మొత్తములు
ఆర్. సి. అండు కంపెనీ చైనా బజారు రోడు మద్రాసు రు. 100-0-0
లాలా గోపాలకృష్ణ గోకులదాసు గారు సాహుకారుపేట మద్రాసు ... రు. 100-0-0
మద్రాసు విద్యార్థుల సంఘం కార్యదర్శి ... రు. 400-0-0
గూడూరు బోర్డు హైస్కూలు హెడ్‌మాష్టరు ద్వారా రు. 20-0-0
పామర్రుపాటి వీరయ్య చౌదరి నిడుబ్రోలు ... రు. 10-0-0
బి. వి. నరసింహారావు దంపతులు బెజవాడ ... రు. 25-0-0
శ్రీమతి బి. సీతారత్నంగారు రు. 5-0-0
లోగడ వసూలైన మొత్తం రు. 7,519-1-8
వెరశి రు. 8,179-1-8

ఆంధ్రమహాసభకు పంపబడిన మొత్తాలు

రాజమహేంద్రవరంలో ఆంధ్రమహాసభ కార్యాలయమునకు రాయలసీమ క్షామనిధికి ఈ క్రింది మొత్తములు పంపబడినవని కార్యదర్శి తెలుపుచున్నారు:—

కనిగిరి జిల్లాకోర్టు మునసబు శ్రీ దేవత సుబ్బారావుగారు రు. 100-0-0
ఇనటూరు నాగభూషణరావు గారి వసూళ్లు ... రూ 5-6-0
[రాజమహేంద్రవరం పౌరు లొసగిన రూ 853-12-0 విరాళంలో రూ 100 వసగంలోని కాఫీహోటల్వాళ్లు ఇచ్చినది.]

బెంగాలు నాయకుల మహాసభ

కలకత్తా, సెప్టెంబరు 6:—
గతరాత్రి కలకత్తా విశ్వవిద్యాలయ భవనమందు మాజీ ఇండియా ప్రభుత్వ వ్యాపారశాఖా సభ్యులగు యస్. ఆర్ సర్కారుగారిఅధ్యక్షతన ఒక పెద్దసభజరిగెను. సర్కారుగారు కొంతసేపు సభలో అధ్యక్షత వహించిరి. అటుపిమ్మట కిరణ శంకరరాయగారు అధ్యక్షత వహించిరి. ఫజ్లుల్ హక్కుగారు, సయ్యదు బద్రుద్దోజాగారు కలకత్తా కార్పొరేషను మేయరు, శ్యామప్రసాదు ముఖర్జీగారు తదితర ప్రముఖులు విచ్చేసిరి.

బెంగాలులోని ప్రజల క్షుధార్తికి ఇతర రాష్ట్రాలలోని వారనేకులు దానధర్మములు చేయుచున్నందుకు యీసభవారు తమ కృతజ్ఞత తెలిగించుచున్నారు. కాని యీ ఆకలిచావును చల్లార్చుటకు ప్రభుత్వము వారే ముఖ్యంగా పూనుకొని సహాయం చేయవలెను. అనే తీర్మానం చేయబడెను.

ఆంధ్ర విశ్వవిద్యాలయం

మదరాసు, సెప్టెంబరు 6:—
ఆంధ్ర విశ్వ విద్యాలయంలో వైద్యశాఖకు అధ్యక్షులుగ మేజరు ఎస్. ఎ. బి., మెప్పర్డుగారు (వైద్య కళాశాల ప్రిన్సిపాలు) వాణిజ్య శాఖకు అధ్యక్షులుగ ఎ. కేమగిరిరావు ఎం. ఎ. (గుంటూరు వాణిజ్య కళాశాల ప్రిన్సిపాలు) గార్లు ఎన్నుకోబడిరి.

వియన్నా ఖాళీచేయబడుచున్నది

జ్యూరిచ్, సెప్టెంబరు 4:—
ఆస్ట్రియా ప్రధానగరమగు వియన్నా నగరాన్ని ఖాళీచేయ జర్మనీప్రభుత్వం తీర్మానించుకొనినదనియు నగరవాసులందరు దక్షిణఆస్ట్రియాకు పంపబడెదరనియు గజెటుడిలాసానుపత్రిక ఒకవార్త ప్రకటించినది.

కావలెను కావలెను కావలెను
ఇండియా గవర్నమెంటు లేబరు డిపార్టుమెంటువారి క్రింద క్లాక్సన్ టైప్‌రైటింగునిమిత్తం కావలెను. ట్రెయినింగు దరిమిలా వుద్యోగములకు గ్యారంటీ కలదు. టైప్‌రైటింగుకాలమందు నెల 1-కి జీతం రు 63-14-0 లు. దరిమిలా జీతం హెచ్చు ఇవ్వబడును.
క్వాలిఫికేషను విద్య కనీసం ఆయిదవఫారం పైగా చదివివుండవలెను.
తూకం 105 పౌనులు. వయస్సు 17½ సం॥ కెంబటు 40 సం॥ ఎత్తు అ. 5-2 వుండవలెను.
క్యాండిడేట్లు వెంటనే బెజవాడ గవర్నరుపేటలో వున్న రావుబహద్దూర్ గొల్లపూడి టెక్నికల్ ట్రైనింగు సెనమిల్ సెంటరులో వచ్చి చేరవలెను.

బెల్లము, బెల్లపు పొడి, నెయ్యి
టోకు అమ్మకానికి సరుకు సిద్ధంగావున్నది
వివరములకు:
భారత్ మాతా యునైటెడ్ కార్పొరేషను,
రంగై గౌండర్ వీధి, కోయంబత్తూరు.

మన దేశం అమూల్య చిత్రాలు విదేశాలలో నున్నవి

బెజవాడ చిత్రకళా ప్రదర్శనంలో అధ్యక్షుని ప్రసంగం

బెజవాడ, సెప్టెంబరు-5:—

నిన్నను బెజవాడలో ఎస్. ఆర్. ఆర్. కాలేజీభవనంలో భారతచిత్రకళాప్రదర్శనమును దెరిచారు. విఖ్యాతుడైన రస్కిన్ దేశపు చిత్రకారుడు నికలసురా ఫరిచిగారు పంపిన సందేశమును సభలో చదివారు. ఈ ప్రదర్శన సభకు ఎం. హెచ్. చిడాగా రధ్యక్షతవహించారు. వీరు అధ్యక్షోపన్యాసంలో ఇట్లు చెప్పారు:—

ప్రాచీనకాలంలో యిండియాలో చిత్రకళాపారంగతులు తయారుచేసినచిత్రపటములు మొదలైన చాలావస్తువులు యిప్పుడు ఇండియాదేశంలో లేవు. ఇవి అయిరోపాఖండములో వున్నాయి ఇండియాలోని చిత్రరచనలలో మిక్కిలి శ్రేష్ఠమైన వాటిని యిప్పుడు చూడవలెనంటే అయిరోపాఖండంలోని దేశాలలోనే చూడవలెను. ఇండియాలో ప్రాచీనులు వ్రాసిన అమూల్యములైన వ్రాతగ్రంథాల ప్రతులు చిత్రపటములు మొదలైన వాటిని మన భావిసంతతులవారు మాచేందుకు యిప్పుడైనా మనదేశీయులు మిక్కిలి శ్రద్ధతో వీటిని సమకూర్చి భద్రపరచడం ముఖ్యకర్తవ్యంగా నేవుంది.

ప్రారంభకుల ప్రసంగం

ఈ ప్రదర్శనమును ప్రారంభిస్తు విస్సా అప్పారావుగారీలాగు చెప్పారు:—

ఆంధ్రోద్యమం ప్రారంభమై అనేకవందల సంవత్సరాలయింది. కాని ఆది 1918 వరకున్ను మత సాంఘిక విషయాలకు మాత్రమే సంబంధించినదిగా వుంది. ఆంధ్రదేశమును ఒక ప్రత్యేక రాజకీయ రాష్ట్రంగా యేర్పరచవలెనన్న ఆందోళనం 1913 లోనే మొదట ప్రారంభమయింది ఈలాగు జరుగడానికి ఆంధ్రులకు హక్కులేదని అనడానికి యెవరూ కూడా సాహసించజాలరు. ఆంధ్రులకు తమిళులమీద లేశమైనా ద్వేషం వుండగూడదు. రాయలసీమలో క్షామంవల్ల బాధపడుతున్న ప్రజలకందరికిన్ని సహాయం చెయ్యడానికి ధనమును సమకూర్చడంలో మహారాజశుమార సర్ విజయగారు మిక్కిలి ప్రశంసనీయంగా పనిచేస్తున్నారు.

ఆంధ్రసభ స్థాయిసంఘం

ఎన్నికలు గూర్చి కార్యదర్శి ప్రకటన

బెజవాడ, సెప్టెంబరు 2:—

ఆంధ్రమహాసభ సంయుక్త కార్యదర్శి శ్రీ సోమసు లక్ష్మీపతిరావుగారు బెజవాడనుంచి ఇట్లు వ్రాయుచున్నారు:—

ఆంధ్రమహాసభ బళ్లారిలో అక్టోబరు 23, 24 తేదీలలో జరుగును. మహాసభ నియమావళి ననుసరించి ప్రతి జిల్లానుండి మహాసభకు లక్షకు ఒకరు చొప్పున స్థాయిసంఘసభ్యులను యెన్నుకోవలసియున్నది. ఆయెన్నికలు మహాసభ జరిగే ముందు నెలరోజులకు పూర్వము జరుగవలెను.

కార్యనిర్వాహక వర్గమువారు గుత్తిలో ఈనెల 25 వ తేదీన సమావేశమయి తూర్పు కృష్ణా, పశ్చిమకృష్ణా, గుంటూరు జిల్లాల యెన్నికలు జరిపించుటకుగాను నన్ను సమావేశకర్తగా నిర్ణయించినారు.

గుంటూరుజిల్లాలో సభ్యత్వపుఫారములు రశీదులు జిల్లా ఆంధ్రసభ ప్రధానకార్యదర్శి శ్రీ పాలికెట్టి ఆదినారాయణసన్యాసిగారు, గుంటూరు అని వ్రాసి తెప్పించుకోవలెను.

ఆంధ్రమహాసభ కార్యవర్గ సంఘసభ్యులైన శ్రీ పిన్నమనేని సూర్యయ్యగారిని స్థాయి సంఘసభ్యుల యెన్నికలు జరుపుటకు కోరినారు.

పశ్చిమ కృష్ణాలో జిల్లాసభను సరించిన తగాదా యింతవరకు పరిష్కరింపబడనందున సభ్యత్వపుఫారములు, రశీదులు నావద్దనుండి పుచ్చుకొనవలసినవారు తీసికొని సభ్యులను చేర్పించగోరుచున్నాను. స్థాయిసంఘ సభ్యుల ఎన్నికలు నేడే జరిపెదను.

తూర్పు కృష్ణాజిల్లా ఆంధ్రమహాసభ అధ్యక్షులును ఆంధ్రమహాసభ కార్మికవర్గ సంఘ సభ్యులును అయిన శ్రీ లేకమల్ల రామచంద్రరావుగారు బందరుసభ్యులను చేర్పించుటకు, స్థాయిసంఘసభ్యుల ఎన్నికలు జర్పించుటకు కోరితిని. వారు పైకార్యక్రమము జర్పించెదరు.

పై కార్యక్రమముప్రకారం ప్రతిజిల్లాను సెప్టెంబరు 15 తేదీ లోపుగా సాధారణసభ్యులను చేర్పించుట పూర్తిచేసి వివిధ తాలూకాలనుండి నూతనజిల్లాసభ్యులను యెన్నుకొని 20 తేదీలోపుగా జిల్లాసభలు సమావేశపరచి ఆంధ్రమహాసభకు స్థాయి సంఘ సభ్యులను, ప్రతినిధులను యెన్నుకొని జాబితాలు నాకు అందజేయ వేడుచున్నాను.

స్థాయిసంఘమునకు సభ్యులను లక్షజనాభాకు ఒక్కొకరు చొప్పునను ప్రతినిధులను పదివేలకు ఒకరు చొప్పునయున్ను యెన్నుకొనవలయును.

రాయలసీమ క్షామనిధి

వసూళ్లు, వినియోగం వివరాలు

కోశాధికారి ప్రకటన

అలమూరు, సెప్టెంబరు 3:—

రాయలసీమ క్షామనిధి కోశాధికారి శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారి క్రింది ప్రకటన గావించుచున్నారు:—

సర్. విజయగారు రాయలసీమ క్షామనివారణనిధికి 10-7-1943 తేదీ మొదలు 25-7-43 తేదీ వరకు వివిధమండలములలోను రు. 45,746-7-11 లు (నలుబది అయిదు వేల ఏడు వందల నలుబది ఆరు రూపాయల యేడు అణాల పదునొకండు పైసలు) రొక్కరూపకముగాను, 600 బస్తాల బియ్యము సంపాదించిరి. 1 వ ఆగష్టు క్షామనివారణ దినముగ ప్రకటించి క్షామనివారణకు ఆంధ్రసోదరులను తోడ్పడవలసినదిగా యుద్బోధించిరి ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభల ద్వారా యిందు మూలకముగా రు. 8,532 విరాళములు వసూలైనవి. ఆంధ్రమహాసభా కార్యాలయమునకు రు. 3,600 లున్ను వచ్చినవి. మొత్తము నిధివసూలైనది 57,878-0-0 ఇంకను వాగ్దానము లిచ్చినవి రావలసినవి రెండువేల పాతిక రూపాయలున్నవి. మొత్తము 60 వేల రూపాయలు నగదు పూర్వకముగను, 20 వేల రూపాయలు బియ్యము రూపకముగను ఇయ్యబడినవి. బియ్యము యింతవరకు 10 వేల రూపాయలు కిమ్మత్తుగలవి వసూలైనవి. ఇంక మిగిలినవి వసూలు కావలయును.

వినియోగం

వసూలైన మొత్తములో బళ్లారిజిల్లా క్షామనివారణ సంఘమువారికి 18,880 రూపాయలు అనంతపురం క్షామనివారణ సంఘమువారికి 8,880 రూపాయలు కర్నూలు జిల్లా క్షామనివారణ సంఘమువారికి 4,880 రూపాయలు వైద్యసహాయము నిమిత్తం ఆంధ్ర వైద్యమండలివారికి రు 360 రూపాయలున్ను పంపబడినవి. పై సొమ్ములు ఆయామండల సంఘమువారిచే క్షామనివారణార్థము ఆయా కేంద్రములలో వినియోగపరచవలసి యున్నది. ఇరువదివేల రూపాయలు ఖద్దరుఉత్పత్తి నిమిత్తము సంస్థల నిర్మాణముకొరకు కేటాయింపబడినది. వసూలుపరుపబడిన బియ్యము ఆయామండలములకు పంపబడినది. రాయలసీమ క్షామనివారణనిధికి తోడ్పడిన వారి పేర్లు ఆంధ్రపత్రిక, ఆంధ్రప్రభ పత్రికలలో ప్రకటింపబడినది. ఈ లెక్కలు సర్. విజయగారి కార్యదర్శిచే ఆడిట్టుచేయబడి సరిచూడబడినవి. 33 వేల రూపాయలు యింతవరకు క్షామపీడితులకు బట్టలుకొని పంచిపెట్టుటకు ఔషధములు నూనె యిచ్చుటకు ఆయా కేంద్రములకు పంపబడినవి.

కర్నూలుజిల్లా రెడ్‌క్రాస్ సంఘముక్షామ ఉపసంఘము

(మా విలేఖరుల వద్దనుండి)

కర్నూలు, సెప్టెంబరు 1:—

కర్నూలుజిల్లా రెడ్‌క్రాసు సంఘమువారి క్షామనివారణ ఉపసంఘ సమావేశము నిన్న సాయంకాలము రెడ్‌క్రాసు సంఘము అధ్యక్షుడగు శ్రీ ఆర్. శివరామకృష్ణన్ ఐ. సి. యస్. గారి అధ్యక్షతను జరిగెను. జిల్లాలో వసూలుకాబడిన రూ 9000/- లకు, ఇండియను ఫ్యామన్ ట్రస్టు ప్రభుత్వమువారలు కలిసియిచ్చిన రూ 11,000/- లను కలిసి రూ 20,000/- లకు చేనేత పారిశ్రామికులచే తయారు చేయబడిన చీరలను కొని క్షామనివారణ కేంద్రములో సరఫరా చేయుటకు తీర్మానించిరి. రాష్ట్రీయ ప్రభుత్వము తమ కోరికను త్రోసి వేయుచు తమకు యేలాటి సహాయము కూడ చేయనందులకు విచారము మరియొక తీర్మానము కూడ గావించిరి.

ఆంధ్రరాష్ట్ర వైద్యసంఘం

తెనాలి, సెప్టెంబరు 1:—

ఆంధ్రరాష్ట్ర రిజిష్టరు దేశీయవైద్య సంఘమువారు నిన్నటిరోజున తెనాలి కన్యకాపరమేశ్వరి సత్రంలో ప్రొఫెసరు డి. రంగాచార్యులుగారి అధ్యక్షతను సమావేశమై రాయలసీమలో రోగపీడితులకు వైద్యసహాయము విరివిగా చేయవలెనియు ఆంధ్రదేశములోని వైద్యశేఖరు లెల్లరు తగిన సహాయము గావింపవలెననియు రాబోవు వైద్యమహాసభ అక్టోబరు మొదటివారంలో తెనాలిలో జరుపుటను తీర్మానించిరి ఇందులకు వలయు ఏర్పాట్లను గావించుటకును, ధనము ఔషధములను సేకరించుటకు ఈ క్రిందివారిని కమిటీ సభ్యులుగా ఏర్పాటు గావించుచు తీర్మానించిరి. ప్రొ॥ డి. రంగాచార్యులు డా॥ మురికిపూడి రామకోటేశ్వరరావు శ్రీ మంతెన రామరాజు డా॥ చంతు సుబ్బారావుగార్లు.

మదనపల్లిలో ఒక అనాథబాలిక

మదనపల్లి, సెప్టెంబరు 3:—

ఒకసంవత్సరము వయసుగల అనాథబాలిక నెవరో ప్రభుత్వపుఆస్పత్రివద్ద విడిచి వెళ్లియున్నారు. ఆస్పత్రివారు బిడ్డను ఆస్పత్రిలో చేర్చికొని పోలీసువారి కీవిషయమును తెలియజేసిరి. క్షామపీడితులు బిడ్డలను పోషించలేక ఈ పనిచేసివేసిరేమో అని అనుకొన్నారు.

తెనాలితాలూకా ఆహారసంఘము

(మా విలేఖరులవద్దనుండి)

తెనాలి, సెప్టెంబరు 1:—

నిన్నటి మధ్యాహ్నం సత్యనారాయణ టాకీసు హాలులో శ్రీ బి. కనక సుందరరావు, బి. ఎ. బి. ఎల్. గారి అధ్యక్షతను ఒక సభ జరిగినది. కొందరు పురప్రముఖులు సమిష్టిగా ఈ క్రిందివారు తెనాలి తాలూకా ఆహారసమస్యా పరిష్కారకమిటి సభ్యులుగా ఏకగ్రీవముగా ఎన్నుకోబడిరి.

అధ్యక్షులు శ్రీ పిల్లలమర్రి బాలకృష్ణశాస్త్రిగారు బి. ఎ. బి. ఎల్., ఉపాధ్యక్షులు శ్రీ అనుకు రామిరెడ్డి ఎం. ఎల్. ఏ. శ్రీ అలపాటి వెంకటరామయ్య, శ్రీ సహకారశిరోమణి, కొయ్యూరు కాశీ విశ్వనాథం శ్రేష్ఠి, శ్రీ వానిరెడ్డి శివలింగ ప్రసాద్, శ్రీ సీలా రాఘవయ్య నాయుడుగార్లు, ప్రధాన కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శులు, శ్రీ సోమపల్లి శివరామకృష్ణయ్య, శ్రీ కంఠంనేని కోటేశ్వరరావుగార్లు, కోశాధికారి శ్రీ లేజళ్ల రాఘవయ్య చౌదరిగారు.

రాజమహేంద్రవరం మునిసిపలు సంఘం

రాజమహేంద్రవరము, సెప్టెంబరు 1:—

నిన్న సాయంకాలము, మాజీ యమ్మెల్యేలులో శ్రీ యక్కా అప్పలస్వామి రెడ్డిగారి అధ్యక్షతక్రింద స్థానిక మునిసిపల్ సంఘసభ జరిగెను. మునిసిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో నడుపుచున్న హరిజన బాలబాలికల నిమిత్తము 337 పలకలను, 362 పుస్తకములను ఎలిమెంటరీ ఎడ్యుకేషను ఫండునుండి కొనుటకు కాన్సిలువారు తీర్మానించిరి.

గోదావరి పుష్కరము కమిటీవారికి పదివేల రూపాయల విరాళమును కాన్సిలువారు కాంక్షనుచేసిరి. పిఠాపురము సమీపమున, మునిసిపల్ ఆవరణలోనున్న, రెండు ఎకరముల స్థలమును, ఐదువేల రూపాయల వగరును ఆంగ్ల వైద్య ఆసుపత్రిని ఏర్పాటు చేసి, నడిపించు నిమిత్తము శ్రీ రుద్రాభట్ల భద్రయ్యగారిచ్చిన దానమును మునిసిపాలిటివారు అంగీకరించిరి.

1942-1943 పరిపాలనా నివేదికపై జిల్లా కలక్టరుగారు చేసిన రిమార్కులపై కౌన్సిలువారు ఆలోచించిరి. పన్నులు వసూళ్లు ఆక్రమణల విషయమై శ్రద్ధతీసికొనుమని కలక్టరుగారు వ్రాసియున్నారు.

అడవిదొంగల అరెస్టు

తాడేపల్లిగూడెం, ఆగస్టు 31:—

తెలగాపాములపుంపుమండి పరారీ అయి ఈ గ్రామ పరిహద్దులోని అడవిలో మకాము పెట్టుకొని యీ చుట్టుపట్ల గ్రామములలో చోరీనేరములు చేయుచున్న రావుల భద్రి గాడు పులివెంకడు అనే వెంకటేసు పాల వారాయణ అను వారలను పోతవరం పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరు ఎ. మావుళ్లుగారు నిన్న సాయంత్రము అడవిలో తిరిమి పట్టుకుని అరెస్టుచేసి తాడేపల్లిగూడెం సబ్ జైలునకు పంపిరి.

కీ॥ శే॥ అయినంపూడి శ్రీరాములు గారు

గుడివాడ, సెప్టెంబరు 3:—

అయినంపూడి శ్రీరాములుగారు- ఆంధ్రపత్రిక ప్రత్యేకవిలేఖరి యైన బి. ఆర్. కె. శాస్త్రిగారి తండ్రి - 31-8-43 తేదీన వారి 85 వ యేట స్వగ్రామమైన గుడివాడ తాలూకా జమీందింటకుర్రుగ్రామంలో వారము దినములు జ్వరపీడితులై పరమపదించిరి. వీరి కిద్దరు కుమారులు యిద్దరు కుమార్తెలు గలరు.

కీ॥ శే॥ తురగా పేర్రాజాగారు

తణుకు, సెప్టెంబరు 3:—

శ్రీ తురగా పేర్రాజాగారు కుమారుడూ నాలుగు దశాబ్దాలనుండి ఆ మరణాంతము తణుకు నాటకరంగస్థలమున వాసిగాంచి యుండిరి. వీరు సెప్టెంబరు 2 వ నాడిన పరమపదించిరి. వీరు శ్రీ వెదురుమూడి శేషగిరిరావుగారు ప్రధానభూమిక ధరించి నపుడెల్ల నాయికాపాత్రధారణ చెయరిం చెడివారు. మరణించునప్పుడు వీరి వయస్సు 57 సంవత్సరములు.

గోదావరి నీటితాలువ - విశాఖపట్నం జిల్లాకు సరఫరా

విజయనగరం, సెప్టెంబరు 2:—

విశాఖపట్నంజిల్లా కరువుజిల్లాల పరిగణింపబడుచున్నది. ఎక్కువగా యున్న గోదావరి నీరును సరఫరా చేయుటకు ప్రభుత్వమువారు ఒక స్కీమును తలపెట్టుచున్నారని ఇన్నటి వారపత్రికయగు వందేమాతరం తెలుపుచున్నది.

తాడేపల్లిగూడెంలో ధాన్యం కొనుగోలు

ఆగస్టు 31:—తాడేపల్లిగూడెం గ్రెయిను పర్చేజింగు ఆఫీసరు శ్రీ ఎం. వి. శేషగిరిరావునాయుడుగారు ఆయా ప్రాంతములప్రజల వుపయోగము నిమిత్తము యీ నెలలో అంతపురమునకు 6,239, బళ్లారి 6,026, విశాఖపట్టణము 13,966 టన్నుల బియ్యమునుకొని పంపించిరి.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, సెప్టెంబరు 6:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)

క్రొత్తరకం మెషిన్‌పప్పు ఆఫీసురకం	
,, ,, ,,	85-0-0 87-0-0
,, బలారుధర ,,	93-0-0 94-0-0
వేరుసెనగనూనె(ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం	168-0-0
ఎక్స్‌పెల్లర్	172-8-0 173-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	16-0-9 16-4-0
అనుదనము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వరకం	195-0-0

చక్కెర

కాన్పూరు	48-15-8 46-5-0

బంగారు వెండి ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 6 —	1-0 గం
పవరను 1-కి (టోపు ధర)	51-4-0
పవరను 1-కి (చిల్లర ధర)	51-8-0
పెట్లా బంగారు (తులం)	71-4-0
గోల్డు మూసా తులము 1-కి	70-8-0
సీమవెండి తులము 100-కి (రేడీ)	116-0-0
వెండి తులం 1-కి	1-3-0

స్వదేశీ మిల్లు నూలు

మద్రాసు, సెప్టెంబరు 6:—

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట) రు. అ. పై

64/2 నిప్పాన్ చలవరకం	35-0-0
జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట) 150 (ఏ)	స్టాకులేదు
(150 నెం. 1) జోతి	,,
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు)	
జపాను రెయాన్ నూలు	స్టాకులేదు
సుధారమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	18-12-0
40 నెం. (5పౌ॥కట్ట)బూడిదరంగు	స్టాకు లేదు
80 నెం (5పౌనులు) బూడిదరంగు	21-4-0
60 నెం (5 పౌనులు)	28-0-0

(కోయంబత్తూరు మిల్లునూలు)

మదరాసు ధరలు

20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)	స్టాకులేదు
20కి కంబోడియా (10 పౌ॥ కట్ట)	17-12-0
40 నెం కామధేను (10 పౌ)	24-9-0
40 నెం కొచిన్ (10 పౌను)	స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)	22-8-0
60 నెం కొత్తారి	22-6-0
60 నెం ధనలక్ష్మి (5 పౌ)	స్టాకులేదు
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)	,,
80 నెం. పయనీరు (5 పౌనులు)	31-8-0
80 నెం.	30-8-0
100 నెం. పయనీరు ,,	స్టాకులేదు
,, ,, ఇతర రకాలు	47-0-0
28 నెం (10 పౌ)	20-0-0
30 నెం ,,	21-4-0
32 నెం ,,	21-8-0

చిత్తూరు రైలుస్టేషనులో రైలుప్రమాదం

చిత్తూరు, సెప్టెంబరు 4:—

చిత్తూరు రైలుస్టేషను గూడ్సు పెడ్డువద్ద నిన్నటిరోజు కొంతమంది కూలీలు పనిచేయుచుండిరి. వారిలో నొక హరిజన స్త్రీయున్ను పనిచేయుచుండెను. సుమారు 7 సం॥ వయస్సుగల ఆ హరిజన స్త్రీ కుమారుడు ఇటునటు తిరుగుచుండి యప్పుడప్పుడు పెడ్డు దగ్గర నెనుక తిరుగుచుండిన గూడ్సు బండ్లకు మధ్య చిక్కుకొని తక్షణమే మరణించెను. పిల్లవాని శరీరము రెండుముండ్లు కాబడినది. మా యూరి గా శవపరీక్ష జరిగినపిమ్మట పిల్లవాని కళేబరము వాని తలిదండ్రుల కొప్పగించబడెను.

నెల్లూరులో పిల్లర దాచినందుకు జరిమానాలు

నెల్లూరు, సెప్టెంబరు 2:—

నెల్లూరు సబ్ డివిజనల్ మ్యాజస్ట్రీటుగారు చంద్రభవన్ కాఫీ హోటలు శ్రీ యం. యస్. సుబ్రహ్మణ్యం అయ్యర్ గారు నూట ముప్పది రూపాయలు చిల్లర దాచిపెట్టినారని రెండువందల రూపాయల జరిమానాలు విధించిరి యెలంపల్లి లక్ష్మీనరసమ్మ లైసెన్సు లేకుండా 48 బస్తాలు బియ్యము, ఇమ్మడి రామయ్య శెట్టి లైసెన్సు లేకుండా 14 బస్తాలు బియ్యము ఉంచుకొన్నందులకు ఒక్కొక్కరికి రెండువందల రూపాయలు జరిమానా విధించిరి. మరి ఒకరు ఆరువందల నమ్ముజీలు పెట్టుకున్నందులకు గాను మూడు రూపాయలు జరిమానా విధించిరి.

తాడిపత్రిలో లిఖితపత్రిక ప్రారంభం

తాడిపత్రి, సెప్టెంబరు 4:—

నిన్న విజయదశమి పర్వదినమునాడు శ్రీ 'కిశోర సమితి'వారి లిఖితపత్రిక పల్వడిన సందర్భమున చిన్న సభజరిగెను. పలువురు తొలిసంచిక వారిర్వదించిరి.

'కిశోర' పత్రిక గౌరవార్థముగ శ్రీ ఏ. పెద్దపరిసింహులుగారు తేనీటి విందునిచ్చిరి.



రోగులకును, రోగానంతరము స్వస్థతపడుచున్నవారికిని, అలసి కలుగజేయుచు రుచ్యముగా నుండు సరియైన ఆహారమును దొరకునట్లుజేయుట పెద్దసమస్య. అట్టిసమయమున మీరు మిక్కిలి సత్వరముగా హార్లిక్సు నుపయోగింపవచ్చును. హార్లిక్సునకు చాల ప్రయోజనములు కలవు.

మొదటిది: చాల సున్నితమైనవారు కూడ హార్లిక్సును తేలికగా జీర్ణించుకొనగలరు. జఠరపూలలకు, ప్రధమాంత్రమున కురుపులకు హార్లిక్సును తీసికొనవలసినదని డాక్టర్లు సలహా నిచ్చెదరు.

రెండవది: హార్లిక్సులోనున్న లాక్టోజ్ మాల్ట్ చక్కెరలు శీఘ్రముగా రక్తములోనికి ప్రవేశించి శక్తిని కలుగజేయును.

మూడవది: హార్లిక్సునందు ఉపయోగకరమైన, రోగానంతరము టిస్యూలను బలపరచు కార్బోహైడ్రేట్సును, ప్రొటీన్సును కలవు.

నాల్గవది: హార్లిక్సు తయారుచేయుట చాల సులభము; పాలుగాని, చక్కెరగాని అవసరములేదు. సహజమైన చక్కెరయు, హెచ్చు మోతాదులో గూడిన పాలును హార్లిక్సునం దిమిడియున్నవి.

అయిదవది: హార్లిక్సు రోగికి ఆకలిని పుట్టించును. ఖరీదు తక్కువ.

HORLICKS

హార్లిక్స్ అతి శీఘ్రముగా కోలుకొనచేయును.

No. H 4143.

"డాక్టర్ మహాంబ్స్ పైటోపిల్స్" నుపయోగించి
నిజమైన దాంపత్య సౌఖ్యమును చవిచూడండి.

యౌవనంలో మీరు తప్పుత్రోవలలో పడి మీ శక్తిని గోల్పోయినట్లయితే, "డాక్టర్ మహాంబ్స్ పైటోపిల్స్" నుపయోగించి మీ రా శక్తిని తిరిగి పొందవచ్చును. సందేహం లేదు. ఫలితములకు గ్యారంటీ వీటిని మీరు క్రమంగా సేవిస్తే మీ శరీర తత్వంలో ఆశ్చర్యకరమైన మార్పు కలుగుతుంది. మీ శరీరమునకు తిరిగి యౌవనం వచ్చి, ఒక నూతన శక్తితో తేజరిల్లుతారు. నిద్రలేమి, స్వప్నస్ఖలనం, నరాల దౌర్బల్యం, మూత్రజాడ్యం, జ్ఞాపకశక్తి నష్టం మొదలైన రోగాలకు "డాక్టర్ మహాంబ్స్ పైటోపిల్స్" నమ్మకమైన ఔషధం. ఒక పెట్టెలో మంచి శక్తివంతములైన పది మాత్రలుంటాయి. రోగములను పూర్తిగా కుదుర్చుటానికి అవి చాలును. దేనికు "డాక్టర్ మహాంబ్స్ పైటోపిల్స్"ను ఉపయోగించండి; రోగులకు మీ దాంపత్య సౌఖ్యపెంచు అభివృద్ధి అవుతుందో మాచుకోండి. వెల రు. 10/- లిపాలాలాక్షి ప్రత్యేకము. మంచి కెమిస్టు లందరివద్దనూ అమ్ముబడును. No. 1.

ఏజంట్లు: అప్పా అండ్ కంపెనీ, 286, చైనాబజారురోడ్డు, మద్రాసు.

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.
(స్థాపితము 1871)

భారతదేశమున ఆదిగానున్న మొట్టమొదటి మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

హెడ్ ఆఫీసు:
బాంబే మ్యూచుయల్ బిల్డింగు,
ఫోర్టు, బాంబాయి.

గత 71 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.

సరసమైన షరతులపై ఏజంట్లు కావలెను.

ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:
యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
సేలం.

ఉచితము! ఉచితము!
ప్రశస్తమైన లివర్ రిస్టువాచీలు స్విడ్జర్లాండులో తయారైనవి.
10 సంవత్సరములు గ్యారంటీ.
రు. 1000 లు పందెము అద్భుత పరిశోధన
మ్యాజిక్ ఉంగరం

ఈ ఉంగరం మ్యాజిక్, మెస్మరిజం వల్ల తయారుచేయబడినది. దీనిని ధరించినవారు ఎటువంటి అసాధ్యకార్యము నైన సులువాయముగా సాధించగలరు. అది యెటువంటి గండం నుండైనా తప్పిస్తుంది. దుష్టగ్రహాల బారినుండి తప్పిస్తుంది. విరోధుల్ని సైతం మిత్రులుగా చేస్తుంది. ప్రేమ, వ్యాజ్యం, ఉద్యోగాలలో జయం. పుష్కలంగా ధనాన్ని ఆకర్షిస్తారు. వేయేల యిది కేవలం అంగరక్ష.
వెల రు. 1-15-0. ప్యాకింగు, పోస్టేజీలకు రు. 0-13-0 లు అధికం.
రు. 5-0-0 లకు. 3 రు. 18-0-0 లకు. 12
ఈ ఉంగరాన్ని అందరు కొనేటందుకుగాను మా ఏజంట్లకు ఒక నిజమైన చేతిగడియారాన్ని ఉచితంగా యివ్వ నిశ్చయించుకుంటిమి. ఈ గడియారం అందంగా నుండును. 10 సం॥ల గ్యారంటీ యివ్వబడును.
ఒకటి లేక రెండు ఉంగరాలు కొనువారికి పోస్టేజి ఖర్చులు రు. 0-13-0. అధికము. మూడు ఉంగరాలు కొనువారికి పోస్టేజి ఉచితము.
మా ఏజెంట్లను ప్రోత్సహించుటకుగాను యీ గడియారాన్ని బహుమతిగా యిస్తున్నాము. గ్యారంటీ చేయబడిన కాలంలో నిలిచిపోయినచో ఉచితంగా, మా స్వంత బాధ్యతపైన బాగుచేయుదెదము. E (2-85)
EASTERN ARTS ACADEMY,
A. NO. 233, LAHORE.

మదరాసులో రేషనింగ్ ప్రారంభము

మదరాసు, సెప్టెంబరు 6:—

మదరాసునగరంలో బియ్యం రేషనింగు నిన్నటినుండి ప్రారంభమయినది. రేషను షాపు లన్నింటిలో మొదటిరోజునే కార్డులు గలవారు చాలమంది బియ్యం కొనుక్కొనటానికి మైలాపూరు షాపులలో చాల ఒత్తిడి యుండెను. మాంబలంలో ఎక్కువ రద్దీ లేదు. ట్రిప్లికేను అర్బనుస్టోర్సులో కొన్ని కాలలందు ఏళోజు ఎనుకు బియ్యం కొనుక్కోవాలో తెలుపుచు జాబితా ప్రకటించి అంటించిరి. రేషనింగు ఆఫీసరులు సెల్వానాయగం పిళ్లై, ఎల్. సి. బ్రయిగారు అన్నచోట్లకు పోయి యేర్పాటులు పరిశీలించిరి. కొన్ని చిల్లర దుకాణాలందు పూర్తిగ 500 మంది రిజిస్టరు కాలేదు. ప్రస్తుతం తెంజాపూరు ఉప్పుడు బియ్యం, నెల్లూరుపచ్చిబియ్యం విక్రయించుచున్నారు. ఇవి రెండు రకం అన్ని దుకాణాలలో లభించును.

5 బస్తాలకు మించిన సరకు

సెప్టెంబరు 5 వ తేదీనాటికి రేషనింగు ఆర్డరు 2 (బి) కాజు ప్రకారం లైసెన్సుదారుకు దుకాణదారుడ్డగానీ, గృహస్థుల వద్దగాని 10 మణుగులకు (లేక 5 బస్తాలు) మించిన బియ్యం, ధాన్యం ఉండినచో అది రేషనింగు ఆఫీసరు వ్రాత పూర్వకముగ అనుమతిలేనిది ఉన్నచోటునుండి యిక్కడికి మార్చరాదని గజెటు ప్రకటన చేయబడెను.

హరిజన విద్యార్థి వేతనాలు

మదరాసు, సెప్టెంబరు 3:—

శ్రీ బి. యస్. మూర్తి, గౌరవకార్యదర్శి, హరిజన సేవకసంఘము, ఆంధ్రశాఖ, మద్రాసు, ఇలా వ్రాయుచున్నారు:—

అఖిలభారత హరిజన సేవాసంఘము వారు ఆంధ్రరాష్ట్రమునకు యీ సంవత్సరము (1943-44) నందు శ్రీ సుమిత్రాదేవి విద్యార్థి వేతనములు 7 శ్రీ ధర్కారు జయంతి విద్యార్థి వేతనములు 10 శ్రీ గాంధీజీ విద్యార్థి వేతనములు 10 మొత్తము 27 విద్యార్థి వేతనములు మంజూరుచేసినారు. వీరిలో బాలికలు 17 మంది, బాలురు 10 మంది. ఈ విద్యార్థి వేతనములవల్ల నెలకు రూ 200 లకు పైగానే ఆంధ్రహరిజన విద్యార్థులకు సాహాయము లభించుచున్నది.

రాయలసీమనుండి వలస

నిడుబ్రోలు, సెప్టెంబరు 2: —

రాయలసీమ ప్రాంతములనుండి అచ్చట తిండి దొరకక యీప్రాంతములకు ఈరోజున 25 మంది వచ్చిరి. నిడుబ్రోలులో రైతులు కొందరు వారికి బియ్యంవగైరా సప్లయి చేయుచున్నారు.

ఇండియన్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు:-ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు, నార్తు బీచిరోడు-మద్రాసు.

లోకల్ ఆఫీసులు: ఎస్ప్లనేడ్, మౌంటు రోడు, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయ నగరు, పురసవాక్కం.

మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనచోట్లను బొంబాయిలోను బ్రాంచీలు పబ్ ఆఫీసులు కలవు

అనుమతిపొందిన మూలధనము రు. ఒకకోటి

యిస్యూచేయబడి చందా పేయబడిన మూలధనము రు. 60,00,000

చెల్లించిన మూలధనము (30-6-43) రు. 27,57,336

రిజర్వు వగైరా ఫండులు రు. 28,01,801

మొత్తం రాబడులు రు. 8 కోట్లకు పైగా

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు రు 5/- లు నుండి పైగా తీసికొనబడును. దినవారీ నిలవ మీద వడ్డీ సాలుకు 2½% చొ॥ న యివ్వబడును.

ఎన్. గోపాలఅయ్యర్,
కార్యదర్శి.

తావలెను

సిగరెట్ల యేజన్సీ

గొప్పరకము సిగరెట్లు, గొట్టం పొగాకుకు ప్రతి పట్టణములోను యేజంట్లు కావలెను. ఏజన్సీషరతులు ఉచితంగా పంపబడును. సిగరెట్ల శాంపిల్సుకు పోస్టేజికి వ్యాకింగుకు. 9 అణాలు పంపుడు. వీ. పి. పి. గా పంపబడవు. B (2-82)

FEDERAL (INDIA) CIGARETTES MANUFACTURING CO.
P. B. 330, LAHORE.

ఆంధ్రదేశ వార్తలు

(మా విలేఖరులద్దమండి)

నెల్లూరు

సెప్టెంబరు 1:— నెల్లూరు మునిసిపల్ కమిషనరుగారు ఉపాధ్యాయులకు కరువు బత్తెము ఒకరూపాయ జాస్తిచేసిరి.

నరసారావుపేట

సెప్టెంబరు 1:-"బిలిన్ బాయిస్" ట్రేయినింగు ఆనంతరము యిటీవల ఇంగ్లాండునుండి తిరిగివచ్చిన పి. సోరయ్యగారి గౌరవార్థమై స్థానిక కంట్రాక్టర్సు పాకశమూరి సోరయ్య బ్రదర్సువారు కడచిన ఆదివారమున గొప్ప టీపార్టీ యిందు సేర్పాటుచేసిరి.

కొణకంచి

ఆగస్టు 29:—స్థానిక శ్రీ రామచంద్ర బాలభక్త గ్రంథాలయముయొక్క 27 వ వార్షికోత్సవము నిన్న శ్రీయుత విశ్వనాథ సత్యనారాయణగారి అధ్యక్షతను జరుపదముగా జరుపబడినది. శ్రీయుత వెంపటి శ్రీనివాసమూర్తిగారు ప్రారంభోపన్యాసము గావించిరి.

నర్సాపురం

ఆగస్టు 31:—ఈ గ్రామంలో మూడు చోట్లనైనప్పటికి లేకుండా కొందరు సారా అమ్ముచుండగా వారిని ఎక్సయిజు సబ్ యిన్స్పెక్టరు శ్రీ సి. నరసింహస్వామిగారు పట్టుకొనిరి. ఇదివరకుండా పీతానిమెరకలో సారా తయారుచేయు సామగ్రిని అంతయు స్వాధీనపరచుకొనిరి. త్వరలోనే యీ విషయంలో కేసులు దాఖలుచేయబడును.

పాలకొండ

ఆగస్టు 30:— పాలకొండ వాస్తవ్యులు శ్రీ కోటేన అప్పారావుగారి భార్య సుమారు 20 సత్సరములు ప్రాయము కలది నిన్నటి దినము నీరు తెచ్చుటకు వెంకటరాజు కోనేరుకు వెళ్లి కాలుజారి అందులో పడి మరణించెను. యీ వార్త స్థానిక పోలీసు వారికి తెలియగానే వారు పంచాయతీ జరిపి శవదహనమున కాజ్ఞనిచ్చిరి.

బెజవాడ

సెప్టెంబరు 1:— శ్రీ॥ శ్రీ॥ యం దూరిసుబ్బారావుగారి భాయాపటమును శ్రీ భ్రమరాంబా మల్లేశ్వర ఆంధ్రగ్రంథాలయమందు శ్రీ " పుబహదూర్ ఆలపాటి కుటుంబరావుగారు బహిర్గత మొనర్చిరి. ఆసభకు శతావధాని దోమా వెంకటస్వామినాయుడుగారు అధ్యక్షతి వహించిరి.

శ్రీ॥ శ్రీ॥ దాసు కేశవరావుగారి వర్ధంతి పుష్పాల రంగయ్యగారు మేళతాళములతో గొప్ప వూరేగింపుతో జరిపిరి.

ఏలూరు

సెప్టెంబరు 1: — స్థానిక హెచ్ ఎంప్లాయీస్ యూనియను ద్వితీయ వార్షికోత్సవం నిన్నటిదినం శ్రీ చలువాది సత్యనారాయణగారి అధ్యక్షతను జయప్రదంగా జరిగినది. శ్రీ కొప్పరావూరు సత్యనారాయణగారి పతాకోత్సవం జరిపిరి. నూతనసంవత్సరమునకు అధ్యక్షులుగ మానేపల్లి అవధానులుగారు, ఉపాధ్యక్షులుగ మద్దుల వెంకటశేషావతారంగారు, కార్యదర్శిగ మాకవెంకటనారాయణగారు, సహాయకార్యదర్శులుగ యల్లంపల్లి వెంకటనరసింహారావుగార్లు ఎన్నుకోబడిరి.

గుడివాడ

ఆగస్టు 31:—గుడివాడ బోర్డుహైస్కూలు ఉపాధ్యాయసంఘ సాధారణసమావేశములో ఈ క్రిందివారు నూతన కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

అధ్యక్షులు:-శ్రీ బి. శేషాచార్యులుగారు హెడ్‌మాష్టరు.

కార్యదర్శి:-శ్రీ టి. సుబ్రహ్మణ్యంగారు

కోశాధికారి:-శ్రీ యస్. గోపాలరావుగారు,

ఇతర కార్యవర్గ సభ్యులు:- శ్రీ బి. మార్కండేయులు, శ్రీ యస్. శివరామయ్యగార్లు.

భీమవరం

ఆగస్టు 31:—పెద్దేర్ల సూరమ్మ అను ఒక క్షత్రియ స్త్రీ 25 సం॥రములయువతి, శ్రీ జి. సాంబశివరాజు అనే వారి ఇంటిలో, ఎవరూలేని సమయమున సుమారు రు 1500 విలువకల్గిన వస్తువులు దొంగలించి నందుకు ఆమెను భీమవరం పోలీసు సబ్ ఇన్స్పెక్టరు శ్రీ బి. వీరాస్వామినాయుడుగారు అరెస్టుచేసి ఆమెపైన 379 ఐ. పి. సి. క్రింద భీమవరం సబుమేజస్ట్రేటుకోర్టులో కేసు దాఖలుచేసినారు. సబుమేజస్ట్రేటు శ్రీ వి. వెంకయ్యనాయుడుగారు కేసు విచారణచేసి, సూరమ్మకు నాల్గునూపసుల శిక్ష విధించినారు. దొంగలించబడిన ఆస్తి యావత్తు దొరికినది.

గన్నవరంతాలూకా రైతుల కోరిక

గన్నవరం, ఆగస్టు 30:—

నిన్నటిదినం గన్నవరంలో శ్రీ సూరపనేని సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగిన గన్నవరంతాలూకా రైతుసంఘసమావేశంలో ఈక్రింది తీర్మానం ఆమోదింపబడెను:—

సుమారు 50 సంవత్సరాలక్రితం 1. తొట్లవల్లూరు 2. గరికపర్రు 3. చినఓగిరాల 4. యాకమూరు 5. పుమ్మమూరు గ్రామాల నాసనిమిత్తం బందరుకాల్వ 17/7 మైలులో ఒకతూము కట్టబడియున్నది. కాని రైతులు అప్పుడు ఆటంకపర్చుటమూలంగా తూము నిరుపయోగమని మూసివేయబడినది. తరువాత పైగ్రామాల భూములు ఆయకట్టులో చేర్చబడే వాటిని జొడ్డుపాటి ధానలక్రిందకు మార్చిరి. ఇది జమీందారు చానలుపటచేత సరియైన మరమ్మతులులేక భూములు సకాలములో సాగుపటలేదు. అందువల్ల యకరానికి 4, 5 బస్తాల ధాన్యం రకక్షకపడా పండుచున్నది. కావున 17/7 ఫర్లాంగులోనున్న తూమును తెరచినట్లయితే ఆయకట్టులో చేర్చబడిన భూమి సకాలములో సాగయి ఎక్కువపంట పండుటయేగాక యిప్పుడు మెట్టభూములుగావుండి మెరకపైరులుకూడా సరిగా పండనిభూములన్ని సకాలములో సులభముగా సాగవుటకు వీలున్నది. ఈతూమును తెరచుటమూలంగా సుమారు 9,000 బస్తాలు ధాన్యం అధికంగా పండుటకు అవకాశ మున్నది. గాన వెంటనే యీతూమును తెరచి అధికాహారోత్పత్తి కార్యక్రమాన్ని ఆచరణరూపంగా చేయాలని ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు.

సంపాదక లేఖ

బొగ్గుగనులలో స్త్రీలు పనిచేయగూడదు

ఆంధ్రపత్రికా సంపాదకులకు

అయ్యా!

ఇండియా ప్రభుత్వం 2-8-43 తేదీన "మన్యా పరగణాల బొగ్గుగనుల లోపల స్త్రీలచే పనిచేయించవచ్చు" నని ఒక ప్రకటన గావించింది. ఇది అంతర్జాతీయ కార్మికసంఘ నిబంధనలకు పూర్తి వ్యతిరేకం. ఈ ప్రకటనకు కార్మికులు తడ్కావయ్యారనే కారణం సమంజసంకాదు. ఈ సమయంలో ప్రభుత్వం ఏ కార్మిక సంఘాలనూడ సంప్రదించనట్లు తెలస్తోంది. కార్మికులకు సక్రమమైన సౌకర్యాలు కలిగినట్లే ఎంతమంది కార్మికులనైనా ఆకర్షించవచ్చు ఈ విషయం ఆలోచించకుండా స్త్రీలచే ఎలాంటి సౌకర్యాలులేని చీకటి బొగ్గుగనులలో పనిచేయించడం కడు ప్రమాదం. అసలే కున్నితమైన స్త్రీల ఆరోగ్యం ఏమౌతుంది?

కాన ప్రభుత్వం వెంటనే యీ ప్రకటనను రద్దుచేసి కార్మిక స్త్రీలను కాపాడాలి. లేదా సెప్టెంబరు 6, 7 తేదీలలో జరుగబోయే త్రైపక్ష కార్మిక సభా నిర్ణయానికి యీ విషయాన్ని వదలి వేయాలి.

టి. సావిత్రి,
కార్యదర్శిని.

జిల్లా మహిళా ప్రచారకకమిటీ, గుంటూరు.

చీరాల చేనేతకేంద్రము

తాళ్ళపల్లి, ఆగస్టు 30:—

నిన్నటిదినము యిచ్చట గుంటూరుజిల్లా చేనేత పారిశ్రామికులసంఘ కార్యవర్గసమావేశము సంఘాధ్యక్షులగు శ్రీ ఆసరాతి రంగనాయకులుగారి అధ్యక్షతను జరిగెను. ఈ దినపు ముఖ్యమైన తీర్మానములు గావింపబడెను.

ప్రభుత్వంవారు నెలకొల్పిన చీరాల సమిష్టి చేనేతకేంద్రములో పేటపాలెం పందిళ్లపల్లి, రామన్నపేట గ్రామములనుచేర్చి అచ్చటిపారిశ్రామికులకు కూడా పనికల్పించవలయుననియు, వృత్తి సరిగ లేక యిబ్బందిపడుచూ, ఆహారకొరత యేర్పడిన ప్రాంతాల్లో తిండిలేక మలమల మాడుచున్న చేనేతపారిశ్రామికుల కష్టాలను నివేదించుకొనే నిమిత్తం ప్రభుత్వంవారు నెలకొల్పనున్న రాష్ట్రీయ ఆహార సలహాసంఘంలో చేనేతపారిశ్రామికులకు ప్రాతినిధ్య మొసంగవలయుననియు తీర్మానాలు గావింపబడెను.

తిరుపతిలో బియ్యము రేషనింగు

తిరుపతి, సెప్టెంబరు 3:—

నిన్నటినుండి తిరుపతిలో బియ్యము, రేషనింగు పద్ధతి ననుసరించి, అమ్ముచున్నారు. తిరుపతి పట్టణములో 8 దుకాణములలో బియ్యము అమ్ముచున్నారు. కో-ఆపరేటివు స్టోర్సువారు తమ సభ్యులకు ప్రత్యేకముగా బియ్యము అమ్ముకుండదని కలెక్టరు వారు ఉత్తరవు చేసిరి.

ఈ దినము ఉదయము తిరుపతి మునిసిపాలిటీ పాకీపనివాండ్రు పనికి రాలేదు. వర్కర్లకు బియ్యము సులభముగా దొరుకునట్లు చేసిన యెడలనే పనికి వత్తురని చెప్పిరట. విమ్మట వర్కర్లకు బియ్యము యివ్వబడెను. జిల్లా కలెక్టర్ శ్రీ అరుణాచలంగారు తిరుపతికి వచ్చియుండి రేషనింగు యేర్పాట్లు చేసిరి.

ఆముదాలు నువ్వులు వాయిదావ్యాపార నిషేధం

ఢిల్లీ, సెప్టెంబరు 4:—

ఇండియా గవర్నమెంటువారు యీక్రింది రీతిగా ఒక ఉత్తరవును ప్రకటించిరి:—

వేరుశెనగ, నీలి అవిసిగింజలు, ఆవాలు కుసుమగింజలు యీ తైలధాన్యముల వాయిదావ్యాపారం చేయకూడదని గత మే మాసమునుండియు నిషేధింపబడుటవల్ల ఇతర చమురుధాన్యములు అనగా, ఆముదాలు, నువ్వులు, పత్తిగింజలు ఎక్కువగా అమ్మబడుచుండెను. వీటికి జట్టు వాయిదా వ్యాపారం ఎక్కువగా సాగుచుండెను.

అందువల్ల ఆముదాలు, పత్తిగింజలు, నువ్వులు వాటికి వాయిదా వ్యాపారాలు 6-9-43 తేదీ సాయంకాలం నుంచి జరుగరాదని నిషేధించుచు యీ ఉత్తరువు జారీచేయడమైనది. ఆనాటికి వ్యాపారస్తులు తమ వాయిదా కంట్రాక్టరులను తమంతటతామే విడుదల చేసికోవచ్చును.

ఆ తేదీనాటికి నిల్వయున్న కంట్రాక్టులు ఇండియా గవర్నమెంటువారు నిర్ణయించిన ధరకు సరిస్కారం చేయబడెను.

పైకెప్పిన మూడురకాల చమురుగింజల విషయములోను ఒక నిర్ణీతధరకు నిర్ణీతమైన పాళ్ళం గలసరకును డెలివరుచేయవలెనన్నవాయిదా కంట్రాక్టులకున్ను డెలివరీ ఆర్డరులకున్ను మూడో ఆసామికి ట్రాన్సఫరు చేయుటకు వీలులేని రైల్వే రశీదులకుగాని, రవాణా నామాలకుగాని పై జెప్పినట్లు నిషేధపు టుత్తరువు వర్తించదు.

బ్రిటిషు సేనలు పామిప్రవేశం

(1-వ పేజీ తరువాయి)

వేయుట, సేనలతోకూడనున్న ఇంజనీర్లు చేయు పని కాని సేనలు చేసెడిపనికాదు కనుక ఇంతవరకు జరిగినది ఇంజనీర్ల యుద్ధము గాని సైనికుల యుద్ధము కాదు. రోడ్లుపాడు చేయుట దారిని నిరోధించుట జర్మను ఇంజనీర్లు చేయుచున్న పని. బాగుచేసికొని దారిని సరిచేసికొనుట బ్రిటిషు ఇంజనీర్లు చేయుచున్న పని. జర్మనులు వెనుకకుపోయి పోయి అనువగు స్థలమువద్ద నిలువబడి యుద్ధము సాగింపనెంచిరేమో తెలియదు పోను పోను వారి ఉద్దేశ్యములు బయటపడగలవు.

ఇటాలియను నౌకాదళ నిర్గమనం

ఇటాలియను నౌకాదళములో అధిక భాగమునకు దక్షిణ ఇటలీలోనిటారంటో రేవు ఆశ్రయస్థానముగా నుండెను. టారంటోను బ్రిటిషుబలము సమీపించునని తెలసికొని టారంటోనుండి ఇటాలియను నౌకాదళము వెడలిపోయినట్లు ఆల్జియర్సు రేడియోద్వారా సమాచారము తెలిసినది.

ఇటలీలో మాంట్గొమరీగారి స్థావరం

అమ్మవు బ్రిటిషుసైన్యాధిపతి యగు మాంట్గొమరీగారు ఇటలీలో యుద్ధమును స్వయముగా నడిపించుటకై సిసిలీనుండి రెజియోయరచ్చారి. కలాబ్రియాలో సుమారు 31 మైళ్ల ప్రదేశము మిత్రమండలి అధీనమైనది పురోగమనార్థము బ్రిటిషువీన కోస్తాలో ఆక్రమించు స్థలము లం రోజుకు రోజు ఎక్కువవచున్నదని జర్మను ప్రకటన ఒప్పుకొన్నది కలాబ్రియాలో తూర్పుపడమర కోస్తాలను కలుపురోడు బ్రిటిషు స్వాధీనమైన తర్వాత కలాబ్రియా సంపూర్ణాక్రమణమునకు ఎక్కువ కాలము పట్టదని ప్రముఖులు అంచనా వేయుచున్నారు.

బ్రిటిషు విమానములు బ్రిటిషు కమాండో దళములు నిర్వహించుచున్న ఘనకార్యములు పోను పోను గాని తెల్లకికావు. సిసిలీనుండి ఇటలీలోకి మిత్రసేనలు రాకుండ నివారించుటకై మెస్సీనా సముద్రము పైకి వచ్చిన ఇటాలియను విమానములకు బ్రిటిషు పిట్ ఫైటరు విమానములు మంచి శాస్తి చేసినవి.

కమాండోలు అనబడు బ్రిటిషు సైనికుల జట్లు వారముక్రిందటనే ఇటాలియను సైన్యముయొక్క వెనుక ప్రక్కను చేరుకొని చాలా కలవరపాటు కలిగించెను. 4 స్థలములను స్వాధీన పరచుకొన్నది, అచ్చగా ఈ కమాండో దళములనియే చెప్పవలెను. విమానములనుండి దిగిన ఇటాలియను సేనలో, వందమందిని మట్టుపెట్టెను.

న్యూయార్కు టైమ్సు అను అమెరికను పత్రిక ఇటలీ దండయాత్రనుగురించి ఇట్లు వ్రాసినది. "ఇటాలియనులపట్ల మిత్రమండలి సైనికాధికారవర్గము తన సద్భావమును వెల్లడించవలెను. జర్మనుసేనలతోను, జర్మను సేనలతో కలసియున్న ఇటాలియను సేనలతోను మాత్రమే మిత్రమండలి పోరదలచుచున్నది. ఇటాలియను సేనల కీసంగతి బోధపరచిన చాలా బాగుండును. జర్మనులక్రింద అణగియున్న ఇటాలియను లకు విముక్తి ప్రసాదించుటే ఈ దండయాత్రయొక్క ఉద్దేశ్యము."

రాయలసీమ క్షామనిధి

బొంబాయినగర వాసులకు విజ్ఞప్తి

బొంబాయి, సెప్టెంబరు 5:—

రాయలసీమ క్షామనిధికి బొంబాయి నగరవాసులు ధన సహాయమును చేయగోరుతూ బొంబాయి ఆంధ్రమహాసభ క్షామనివారణ ఉపసంఘం అధ్యక్షుడు దివాను బహదరు నారాయణరావుగారు మొదలైనవారు యీ రీతిగా ఒక విజ్ఞప్తిప్రకటించారు.

ఆంధ్రదేశంలో పశ్చిమభాగంలో రాయలసీమ అనబడే కడపకర్నూలు బళ్లారి అనంతపురంజిల్లాలలోను చిత్తూరు జిల్లాలోను కాటకం యేర్పడడంవల్ల స్త్రీలు, పురుషులు, బిడ్డలు మొత్తం సుమారు 800000 మంది అన్నవస్త్రాలులేక చాలాకష్టపడుతున్నారు. వీరనుభవిస్తున్న దుర్భరకష్టాలను బొంబాయి నగరవాసులకు వివరంగా తెలియజేసేందుకు బొంబాయి వెళ్లవలసిందని సుప్రసిద్ధ ఆంధ్రనాయకులైన దేశభక్త కొండ వెంకటప్పయ్యగారిని యీ మధ్య అనంతపురములో జరిగిన ఆంధ్రమహాసభ స్థాయీ సంఘమువారు కోరారు. బొంబాయిలో రాయలసీమ నిధికి ధనమును వసూలు చేసేందుకు వెంకటప్పయ్యగారు బొంబాయి వచ్చినప్పుడు వారికి సహాయము చేసేందుకు బొంబాయిలో పక సంఘమును యేర్పరచవలసిందని ఆంధ్రమహా సభాధ్యక్షులైన విజయనగరము మహారాజ కుమార్ సర్ విజయా ఆనందగారు సూచించినందున ఆ రీతిగా బొంబాయిలో పక సంఘమును యేర్పరిచారు. ఈ నిధికి ధనమును ఇచ్చిన బొంబాయినగరవాసులకు యీ సంఘమువారున్ను రాయలసీమ క్షామనిధి సంఘంవారివల్ల అధికారమును పొందినవారున్ను రసీదులను యిస్తారు. బొంబాయిలో వసూలైన ప్రతి కానీనికూడా వీరు వెంటనే ఆంధ్రమహాసభ స్థాయిసంఘంవారికి పంపుతారు. వారిచే నియమించబడినవారు ఆ జిల్లాలోని రాధారులైనవారికి అన్నం, బియ్యం, బట్టలు మొదలైనవాటిని పంచిపెడుతూవుంటారు.

1901 లో కలిగిన క్షామంవల్ల మిక్కిలి హెచ్చుమంది చనిపోయారు ఇప్పుడు కలిగిన కాటకం 1901 లో కలిగినదానికంటె అనేకరెట్లు దారుణమైనదిగావుంది వెలకొలది ప్రజలకు పనులను యేర్పరచి వారికి జీవనాధారమును కలిగించడానికి ప్రభుత్వంవారు తాత్కాలికంగా పనులను యేర్పాటు చేస్తున్నారు. వీరికి సహాయం చెయ్యడానికి తమకుతోచిన రీతిగ ప్రభుత్వంవారు ప్రయత్నం చేస్తున్నారు.

తమ గ్రామాలలో తిండిదొరకనందున అనేక కుటుంబాలవారు తమయిళ్లను వదిలేసి ప్రభుత్వంవా రేర్పరచిన సెంటరులకు వెళుతున్నారు. వీరక్కడ అధికారులు నియమించిన పనులనుచేసి జీవిస్తున్నారు. గనక బొంబాయినగరంలోను, జిల్లాలలోనవున్న ఉదారస్వభావులైన ప్రజలందరున్ను యీ రాయలసీమ క్షామనిధికి మిక్కిలి హెచ్చుగా ధన సహాయమును చేయవలెనని యీ సంఘంవారు కోరుతున్నారు.

అడ్రెసు:—ప్రెజరరు డి. వి. ఎల్. నరసింహారావుగారు బొంబాయి 1. కార్యాలయం లక్ష్మీభవనగవుజుదళపార్కు బొంబాయి, టెలిఫోను నంబరు 2844.

2. వికలశాయన బిల్డింగులోహారుచాలు బొంబాయి, టెలిఫోను నంబరు 26450.

ప్రపంచ వ్యవహార పరిశీలన

భారతదేశంలో ఒక సంస్థను ఏర్పరచాలి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4:—

అంతర్జాతీయ వ్యవహారములను భారతదేశమునకు సంబంధించిన విధముగా పరిశీలించుటకు భారతదేశములో ఒక పరిశీలనా సంస్థను స్థాపించవలెనని కోరుచూ ఒక విజ్ఞప్తిని పండిత హృదయనాథ కుంజ్రూ, పి. ఎస్. సప్రూగారలు స్టేట్ కౌన్సిలులోని ప్రభుత్వ ప్రతికూల పక్షసభ్యులు చాలామంది సంతకంచేసి ప్రజాభిప్రాయార్థము ప్రకటించిరి.

ఈ ఏర్పాటు చేయబడు సంస్థలో దేశమందలి భిన్నపక్షముల ప్రతినిధులుండవలెనని కోరుచున్నారు. ఏపక్షము తరపునను ప్రత్యేకము ప్రచారము చేయరాదు. కాని సశాస్త్రీయమైన వ్యవహార పరిశీలన చేయవలెను.

బెజవాడ

సెప్టెంబరు 1:—

బెజవాడ మునిసిపల్ కమీషనరు పుణ్యకోటి మెదలియార్‌గారు ట్రాన్సఫరు అయినందున ఎ. రాఘవరెడ్డిగారువచ్చి ఈరోజున చార్జి పుచ్చుకొనిరి. ఈ వుద్యోగుల గౌరవార్థం మునిసిపల్ వుద్యోగులు మునిసిపల్ ఆఫీసునందు అల్పాహారవిందు జరిగినది.

గుంటూరు

ఆగస్టు 31:—

నిన్నసాయంకాలము హిందూకళాశాల భవనములో శ్రీయుత మధ్వశ్రీ కాశీకృష్ణాచార్లగారి అధ్యక్షతక్రింద, కవిశేఖరపట్టాభిషేక పూర్ణ ప్రజ్ఞాచార్యులు "అష్టావధాన" మొనర్చిరి. హిందూకళాశాల విద్యార్థులు రూ 116 సమర్పించిరి.

సురాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

జిబ్బుగా నుండకుడు!

దృఢముగాను, చలాకీగాను ఉండుడు

• మీరు కృశించిపోయినప్పుడు, మీరు చేయుచున్న కార్యములను చేయలేరు. అప్పుడే మీరు వాటర్‌బరీస్ కాంపౌండును పుచ్చుకొనవలసినది. వాటర్‌బరీస్ శరీరమునలవరచే పదార్థములను తేకూర్చును...రక్తమును వృద్ధిచేయు లివర్, మూల్తు పారములు. అది కృశింపజేయు కైత్యములు, చిన్నదిన్న జబ్బులు మొదలయిన వాటినుండి కాపాడును. ఒక వాటర్‌బరీస్ కాంపౌండు సీసాను తెచ్చుకొని నేటినుండే సేవించుట ప్రారంభింపుడు.

వాటర్‌బరీస్ కాంపౌండు

మిమ్ముల నారోగ్యవంతముగా నుంచును

మిక్కిలి లాభకరమైనది

బకింగ్‌హాం & కర్నాటిక్ కంపెనీ, లిమిటెడ్

వారిచే తయారుచేయబడిన

బి. 4992 చలవచేయని లాంగ్‌క్లాత్ (గుడ్డను) కొనుడు

చాల చౌక, ఎక్కువకాలము ఉండును. పర్టింగులకు ఇంటిలో అనేక యితర ప్రయోజనములకు పనికివచ్చును

ఇతరవూళ్లలో చిల్లరధర గజము 10 అణాలు కంటే హెచ్చులేదు

దక్షిణ ఇండియాలో చిల్లరదుకాణము లన్నిటియందు దొరకును.

మీరు కొనేముందు గుడ్డపై ఈగుర్తు చూచుకొనండి.

పునర్యౌవనం పొందేదెట్లా?

రెజువైన్ చికిత్సవలన యౌవ్వనంతిరిగి పొందవచ్చును. దానిని సేవించు నన్నాళ్లు నిగ్రహం కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిరోజునే గొప్పతనం కనిపిస్తుంది. రెండు ఔషధాలున్నవి. ఒకటి లోపలికి పుచ్చుకునేది. రెండవది పైపూతకు. దానిని సేవించు పూర్తి కాలానికి రెజువైన్ అని చెప్పబడును. ఈ రెండుమందుల గుణము మొదటి మోతాదుకే కనిపించును. ఆరోగ్యవంతుడు దీనిని సేవించినచో యౌవ్వన సౌభాగ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు. 4(2-79)

పూర్తిమోతాదురు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం. నిగ్రహశక్తిగలవారికి మాత్రమే ఔషధముపంపబడును.

అడ్రెసు:-AKSIRI DAWA KHANA, Kalan Mahal (A.P.M.) P. B. 41, DELHI.

స్టాకిస్టులు:అప్పా అండ్ కో, వైనాబజారు, మద్రాసు.

ఇకమీద ఋతుబాధలకు గురికాదు

ఆమె 'శాంతి అశోక'ను కనుగొనినదాకా, దేహబాధలనేగాక, మానసిక వ్యథలనుకూడ అనుభవించినది. ఇప్పుడు ఆమె, నెలలోని ప్రతిరోజును, రోజులోని ప్రతిగంటయును జీవితానందమును పూర్తిగా అనుభవించుచున్నది.

శాంతి అశోక

అత్యుత్తమ గర్భాశయ రోగ నివారిణి

శాంతి కుటీరం, తణుకు, ప. గోదావరి

సోల్ ఏజెంట్లు:—శ్రీ కృష్ణా జనరల్ స్టోర్స్, తణుకు

S A—K. 3 TG.

వేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

ధన్వంతరీదేవభూషణ, పిటూరి నానుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లమూలికల పేర్లును, తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకగుణగతులు, గొప్పఔషధయోగములు నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివృద్ధి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషన్ పేరు తెలుపుచెడల చార్జీలకు పుస్తకము పంపుదును. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసినది.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.